

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 281 గురువారం, అక్టోబర్ 29 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ లెక్చరర్లకు ప్రత్యక్ష వెబినార్

హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి

ఇంటర్మీడియట్ విద్యలో చేపడుతున్న విద్యా సంస్కరణల్లో భాగంగా తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ లెక్చరర్ల కోసం తొలిసారిగా ప్రత్యక్ష సబ్జెక్టు వారీ వెబినార్‌ను నిర్వహించింది. అక్టోబర్ 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాలిడేషన్ నియమాలపై లెక్చరర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలోని, ప్రైవేట్ యాజమాన్య జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్ల కోసం మొత్తం 24 సబ్జెక్టుల్లో ఈ వెబినార్‌ను నిర్వహించారు. ఇంటర్మీడియట్ విద్యలో నూతనంగా ప్రవేశపెట్టిన వాలిడేషన్ నియమాలపై స్పష్టత కల్పించడం, ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన మార్గదర్శకాలను అందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడం, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడం, విద్యా--పరీక్షా విధానాల్లో ఏకరూపత తీసుకురావడం ఈ నియమాల లక్ష్యమని మండలి తెలిపింది.తొలిసారిగా వివిధ యాజమాన్యాలకు చెందిన జూనియర్ లెక్చరర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆయా సబ్జెక్టులకు చెందిన నిపుణులు వాలిడేషన్ నియమాలను వివరించడంతో పాటు వాటిని విద్యా ప్రక్రియలో ఆచరణాత్మకంగా ఎలా అమలు చేయాలనే అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. నిబంధనల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పాల్గొన్న లెక్చరర్ల అభిప్రాయాలు, సూచనలను కూడా మండలి సేకరించింది.వెబినార్‌కు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన లభించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి 4,193 మంది, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలోని జూనియర్ కళాశాలల నుంచి 5,808 మంది, ప్రైవేట్ యాజమాన్య జూనియర్ కళాశాలల నుంచి 4,271 మంది లెక్చరర్లు నమోదు చేసుకున్నారు. మొత్తంగా 14,272 మంది లెక్చరర్లు నమోదు చేసుకోవడం ద్వారా కార్యక్రమానికి లభించిన విస్తృత ఆదరణ వెల్లడైంది. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మండలి చేపడుతున్న చర్యల పట్ల ఉపాధ్యాయ వర్గాల సానుకూల స్పందనకు ఈ సంఖ్య నిదర్శనంగా నిలిచింది.వెబినార్‌లో అందించిన మార్గదర్శకత్వం లెక్చరర్లకు నిరంతరం అందుబాటులో ఉండేలా కార్యక్రమానికి



సంబంధించిన రికార్డు చేసిన వీడియోలను రానున్న రోజుల్లో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. జూనియర్ లెక్చరర్లు అవసరమైనప్పుడు వాటిని వీక్షించి తమ సబ్జెక్టుకు సంబంధించిన వాలిడేషన్ నియమాలను పునఃసమీక్షించుకోవచ్చ ని సూచించా రు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించేందుకు కృషి చేసిన సబ్జెక్టు నిపుణులు, అధికారులు, సమన్వయకర్తలు, నిర్వాహకులు, ఇతర భాగస్వాములకు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలోని, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, జూనియర్ లెక్చరర్లు ఉత్సాహంగా పాల్గొని సహకరించినందుకు అభినందనలు తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన నియమాలపై సమగ్ర మార్గదర్శకత్వం అందించిన నిపుణులను, విలువైన సూచనలు అందించిన లెక్చరర్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. వెబినార్‌కు లభించిన విశేష స్పందన విద్యా సంస్కరణలను అర్థం చేసుకుని వాటిని సమర్థవ ంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయ సమాజం చూపుతున్న సమిష్టి నిబద్ధతకు నిదర్శనమని మండలి పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడం, వాలిడేషన్ నియమాలను సమర్థవంతంగా అమలు చేయడం, విద్యా--పరీక్షా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచడంపై మండలి తన నిబద్ధతను కొనసాగిస్తుందని కార్యదర్శి తెలిపారు.

చీర ధర చూస్తే షాక్..


గరుడ మాల్‌లో అధిక వసూళ్లపై ఆరోపణలు



జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి జమ్మికుంట పట్టణంలోని గరుడ షాపింగ్ మాల్‌లో వస్త్రాల ధరల విషయంలో వినియోగదారుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పండుగల నేపథ్యంలో దుస్తుల కొనుగోళ్లకు వచ్చే కస్టమర్ల నుంచి కొన్ని వస్త్రాలకు మార్కెట్‌లో ఉన్న ధరలతో పోలిస్తే అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పండుగ షాపింగ్ కోసం మాల్‌కు వెళ్లిన కొందరు వినియోగదారులు.. ఒకే రకమైన చీరలు, దుస్తులకు ఇతర దుకాణాలతో పోలిస్తే భారీగా ధరలు చెబుతున్నారని అంటున్నారు. కొన్నింటికి ముద్రించిన గరిష్ఠ చిల్లర ధర, వసూలు చేస్తున్న మొత్తంపై స్పష్టత లేకపోవడంతో కొనుగోలుదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు కొనుగోళ్లకు సంబంధించిన బిల్లుల విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.పండుగ సీజన్‌ను ఆసరాగా చేసుకుని వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నారా అనే అంశంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వస్త్రాలపై ఉన్న ధరలు, విక్రయ బిల్లులు, వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న మొత్తాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.గరుడ షాపింగ్ మాల్‌లో వస్త్రాల ధరలపై వస్తున్న ఆరోపణలపై తూనికలు, కొలతల శాఖతో పాటు సంబంధిత వినియోగదారుల వ్యవహారాల అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వ్యవసాయ శాఖలో క్రూరమైన వేధింపులు - కులం పేరు చెప్పి బెదిరింపు - ఉద్యోగుల కన్నీటి గాథ

- కరీంనగర్ నుండి ఆదిలాబాద్ దాకా ఒకే వేదన
- ఆమె ఆగడాలకు అంతం ఎక్కడ
- వాస్తవాలు రాస్తే కేసులంటూ బెదిరింపు
- పాత్రికేయుల నోరు నొక్కే కుట్ర
- ప్రత్యేక విమర్శనాత్మక కథనం:



ఆదిలాబాద్, జోర్దార్ ప్రతినిధి

1. ఆమె తీరే వేరు – వేధింపులే ప్రత్యేక శైలి:

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక వ్యవసాయ శాఖ అధికారి తీరుపై ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖలో ఆమె శైలే ప్రత్యేకం అని, ఆ శైలి ఉద్యోగులను వేధించడమేనని అంటున్నారు. కరీంనగర్ జిల్లాలో పనిచేసినప్పుడు కూడా అక్కడి ఉద్యోగులను వేధించిన ఘనత ఆమెదేనని చెబుతున్నారు. అక్కడి నుండి ఇక్కడి దాకా ఒకే వేదన కొనసాగుతోందని ఉద్యోగులు వాపోతున్నారు.

2. కులం పేరుతో బెదిరింపులు – బదిలీలతో శిక్ష:

ప్రభుత్వ ఉద్యోగ నిబంధనల్లో లేని విధంగా కుల ప్రస్తావన తెచ్చి, అమాయకులపై కుల వివక్ష చట్టం కింద కేసు పెడతానంటూ బెదిరించడంలో రాష్ట్ర చరిత్రలోనే ముందు వరుసలో నిలిచారనే ఆరోపణ ఉంది. మాటలతో వేధిస్తూ, కష్టపడి పనిచేసిన వారిని కూడా బదిలీ చేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. శాఖలోని ఉద్యోగుల జీవితాలతో నరకం చూపిస్తున్నా రని, మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

3. రాత్రి వేళ దృశ్య సమావేశం పేరుతో మానసిక హింస:

పగలు పనులు చేసినా చాలదన్నట్లు రాత్రి ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు దృశ్య సమావేశం పేరుతో ఉద్యోగులను నిర్బంధించి వేధిస్తున్నారనే ఆరోపణ ఆమెకే సొంతం. దీంతో ఉద్యోగులు మనోభావాలు దెబ్బతిని ఉద్యోగం చేయలేకపోతున్నారు. నాలుగు విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉద్యోగాలను వదిలేసి నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

4. పై అధికారికి ఫిర్యాదు – కరీంనగర్ లోనూ ఘన చరిత్ర:

ఈ అధికారి వద్దు అంటూ శాఖ ఉద్యోగులే వ్యవసాయ శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లాలో ఉద్యోగం చేస్తున్నప్పుడు ఎన్నో తప్పిదాలు చేసి, లోతైన అవకతవకల్లో ఇరుక్కున్నారని, అక్కడ కూడా ఇదే తరహా వేధింపులకు పాల్పడ్డారని సమాచారం. వ్యవసాయ శాఖలో కూడా ఆమె చరిత్ర ఘనమైనదనే ప్రచారం ఉంది.

5. వాస్తవాలు రాస్తే కేసులు – పాత్రికేయుల నోరు నొక్కే ప్రయత్నం:

ఎవరైనా పత్రికా విలేకరులు వాస్తవాలు రాస్తే వారిపై కేసు పెడతామంటూ బెదిరించడం ఆ అధికారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ఇతర పత్రికల్లో వచ్చిన కథనాలను కూడా చూడకుండా, వాస్తవాలు పరిశీలించకుండా పోలీసు అధికారులు కూడా వాస్తవాలు రాస్తే కేసు పెడతామంటూ పోలీసు కేంద్రాలకు పిలుస్తున్నారని కొందరు పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని విమర్శలు వస్తున్నాయి.

6. ప్రభుత్వం స్పందించాలి – నిఘా విచారణ జరపాలని డిమాండ్:

ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి కృషి చేస్తుంటే, చీడపురుగులాంటి ఇలాంటి అధికారి వల్ల శాఖ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతిని వారు ఉద్యోగం చేయలేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సదరు జిల్లా అధికారి కరీంనగర్ జిల్లాలో ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు చేసిన పనులపై నిఘా, అమలు మరియు అవినీతి నిరోధక శాఖలతో విచారణ జరిపించాలని ఒక సామాజిక కార్యకర్త రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు.

మొక్కుబడిగా సీడబ్ల్యూసీ ఇంటర్వ్యూలు!

- 600 మందికి పైగా అభ్యర్థులు.. పది రోజుల్లోనే ఎంపిక పూర్తి!
- ఒక్కో అభ్యర్థికి మూడు నిమిషాలేనా?
- పిల్లల భవిష్యత్తుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించాలి

జోర్దర్ నిఘా బృందం హైదరాబాద్

పిల్లల హక్కుల పరిరక్షణ, సంరక్షణ, సంక్షేమానికి కీలకమైన బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ) చైర్‌పర్సన్లు, సభ్యుల నియామక ప్రక్రియపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 600 మందికి పైగా అభ్యర్థులు పోటీపడుతున్న నేపథ్యంలో, కేవలం పది రోజుల్లోనే ఇంటర్వ్యూలు పూర్తి చేయాలనే నిర్ణయం చర్చనీయాంశంగా మారింది.

మూడు నిమిషాల్లోనే సామర్థ్యాన్ని ఎలా అంచనా వేస్తారు?

రోజుకు సుమారు 80 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తే, ఒక్కొక్కరికి సగటున మూడు నిమిషాల సమయం మాత్రమే కేటాయించే పరిస్థితి ఏర్పడవచ్చు. కొందరికి ఒకటి నుంచి మూడు నిమిషాల్లోనే ఇంటర్వ్యూ పూర్తవుతున్నట్లు సమాచారం. ఇంత తక్కువ సమయంలో అభ్యర్థుల విద్యార్హతలు, సామాజిక సేవలో అనుభవం, బాలల హక్కులపై అవగాహన, చట్టపరమైన పరిజ్ఞానం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఎలా అంచనా వేస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

జేజే చట్ట నిబంధనలకు ప్రాధాన్యమేది?

జువైనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం, 2015 ప్రకారం సీడబ్ల్యూసీ పదవులకు అర్హులైన వ్యక్తులను ఎంపిక చేయడం కీలకం. పిల్లలపై వేధింపులు, నిర్లక్ష్యం, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, అనాథ పిల్లల సంరక్షణ వంటి సున్నితమైన అంశాలపై అవగాహన ఉన్నవారికే బాధ్యతలు అప్పగించాలి. ఈ నేపథ్యంలో నిర్దేశిత అర్హతలు, అనుభవం, ఎంపిక ప్రమాణాలను సమగ్రంగా పరిశీలిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఆరోపణలు ఎదుర్కొంటున్న అభ్యర్థుల సంగతేంటి?

గతంలో ఆరోపణలు ఎదుర్కొన్నట్లు ప్రచారం జరుగుతున్న కొందరు అభ్యర్థులు కూడా ఎంపిక ప్రక్రియలో ఉండటంపై చర్చ జరుగుతోంది. అయితే, ఆరోపణలు మాత్రమే నేరాన్ని నిర్ధారించవు. సంబంధిత రికార్డులు, విచారణ వివరాలు, వర్తించే నియామక నిబంధనల ఆధారంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థుల నేపథ్య పరిశీలనకు అనుసరిస్తున్న ప్రమాణాలపై స్పష్టత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

తొందర కంటే పారదర్శకత ముఖ్యం!

నియామకాల కోసం నెలల తరబడి ఎదురుచూసిన పరిస్థితుల్లో, ఇప్పుడు తక్కువ వ్యవధిలోనే ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలనే వేగం ఎందుకనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇంటర్వ్యూలకు తగిన సమయం కేటాయిస్తున్నారా? అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నారా? ఎంపికలో నిర్దిష్టమైన మూల్యాంకన విధానాన్ని పాటిస్తున్నారా? అనే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పిల్లల భవిష్యత్తుతో ముడిపడిన సీడబ్ల్యూసీ నియామకాల్లో తొందరపాటు కంటే నాణ్యత, పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యం ఇవ్వాలని అర్హులైన అభ్యర్థులు కోరుతున్నారు

ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఎంపిక ప్రక్రియను సమీక్షించి, అర్హులకు న్యాయబద్ధమైన అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పనితీరు,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర,ఆయుధాల వినియోగం,సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు వివరించారు.దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు,మహిళలు, బాలల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల సమస్యలపై సర్పంచుల సమరశంఖం!

■ వేసవి నీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు తీసుకోవాలి..

సింగరేణి అధికారుల గైర్హాజరుపై అసంతృప్తి

రామగిరి,జోర్దార్ ప్రతినిధి:గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రామగిరి మండల సర్పంచులు కోరారు. బుధవారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమీక్ష సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు తమ సమస్యలను ప్రస్తావించారు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వేసవి ముంచుకొస్తోంది.. తాగునీటిపై ఆందోళన

రానున్న వేసవిలో సుందిళ్ల గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ఆ గ్రామ సర్పంచ్ సమావేశంలో తెలిపారు. ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను కోరారు. మరోవైపు విద్యార్థులకు



అందించే పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టుపనిలో నాణ్యత లోపిస్తోందని, దీనిపై అధికారులు దృష్టి సారించి నాణ్యమైన దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం ఏదీ?

లద్నాపూర్, పన్నూరు గ్రామాల సర్పంచులు సింగరేణికి సంబంధించిన సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. తమ గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకోవాలంటే సంబంధిత సింగరేణి అధికారులు సమీక్ష సమావేశాలకు హాజరుకావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారులు హాజరైతేనే సమస్యలను వివరించి పరిష్కారం కోరే అవకాశం ఉంటుందని తెలిపారు.

గ్రామాలకు పశువైద్యులు రావాలి


పశువులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి పర్యటనలు కీలకమని రత్నాపూర్ సర్పంచ్ పేర్కొన్నారు. పశువైద్యులు, సహాయక సిబ్బంది గ్రామాలను సందర్శించి పశువులకు అవసరమైన వైద్య సేవలు అందించాలని కోరారు. గ్రామాల్లో పశుపోషకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

వివిధ శాఖల అధికారులు హాజరు

సమావేశంలో ఎంపీడీఓ బి.శైలజారాణి, ఎంపీఓ ఎం.సమ్మిరెడ్డితో పాటు వ్యవసాయ, ఉద్యానవన, విద్య, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, విద్యుత్, మిషన్ భగీరథ, నీటిపారుదల, రెవెన్యూ, అటవీ, పశుసంవర్ధక, రహదారులు భవనాలు, మత్స్య, ఎక్సైజ్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్టీసీ, ఇందిరమ్మ ఇళ్ల శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.బుధవారం పేట, చందనాపూర్, జల్లారం, లద్నాపూర్, లోంక కేసారం, ముస్త్యాల, పన్నూరు, రాజాపూర్, రత్నాపూర్, సుందిళ్ల గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. గ్రామాల సమస్యలపై చర్చించిన అధికారులు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయం అవసరమని సమావేశం దృష్టికి వచ్చింది.

విషవాయువుల నుండి విముక్తికై..

రనభేరై రణములోన వస్తూ..
పాదయాత్రై ప్రజలతరపున నేసున్నానని ..
ప్రజాసైనికుడై ప్రజలచేతకు వస్తూ..
డంపింగు నిర్వాసిత ప్రాంతమంత పాదయాత్రై..
ప్రశ్నించే గొంతుకై ప్రశ్నిస్తూ..
నల్లగొండను మించిపాయే ఫ్లోరైడ్ భూతం..
మీథేన్ విషవాయువుల వలలో చిక్కిన అక్షరాల 24 లక్షల మంది విల విల..
గోల్కొండను చూస్తే అందం..జవహర్ నగర్ ను చూస్తే వికారం..
పంట భూములు విషపు భూములై తరిమేసేను..
పశుసంపద కరిగిపోయి జీవములో జీవించే కోటి జీవరాశులు..
ఎక్కడ పోయేను ఎవరు మాయం చేశెరో..
భాగ్యనగరం చెత్తంతా ప్రతిదినము పదివేల టన్నుల వ్యర్థాలు జల కాలుష్యం వాయు కాలుష్యం శబ్ద కాలుష్యం ప్రజలకు నిర్వాసితులకు అంతుచిక్కని వ్యాధులతో అయోమయం..
ప్రాణాంతకమైన వ్యాధులతో ప్రాణాలే గాలిలొ కాలువంగా అందమైన భాగ్యనగరంలో మురికి కూపం ఎవరి పాపం..
మీథేన్ భూతాపంతో బగ బగ మండెను..
డంపింగు యార్డు ను కదలించ ప్రజా నాయకుడు ..
పాదయాత్రై ఈటల రాజేందర్ కదిలిండు చూడు..
ఉద్యమం ప్రజా ఉద్యమం గా మారి గొంతు లేని గొంతుకు గొంతై..
నినాదం దావాల విశ్వవ్యాప్తినేను..
ప్రజల కన్నీటి వ్యధలను తిరుస్తుందని..
ప్రజల నమ్మకం..
మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాద యాత్రకు మద్దతుగా..



దామరపల్లి.. నర్సింహారెడ్డి
9581358696

వీడియో జర్నలిస్ట్ పులిపాక శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరం



■ ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు.

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ తిలక్ నగర్‌కు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్, పులిపాక శ్రీనివాస్ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందడం అత్యంత బాధాకరమని సీనియర్ జర్నలిస్టులు అంబిలపు శ్రీనివాస్, టీఎస్ జేయు జిల్లా అధ్యక్షులు రాజు పటేల్, ప్రధాన కార్యదర్శి కల్వల అరుణ్ కుమార్,లు అన్నారు.
బుధవారం భౌతికకాయాన్ని సందర్శించి, పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంతో పాటు మంచిర్యాల జిల్లా కేంద్రంలో వివిధ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో గత 20 ఏళ్లుగా సీనియర్ కెమెరామెన్‌గా సేవలందిస్తూ జర్నలిజం రంగంలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న పులిపాక శ్రీనివాస్, మరణం మీడియా రంగానికి తీరని లోటనీ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని, వృత్తిపరమైన సేవలను స్మరించుకుంటూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.
ఈ దుఃఖ సమయంలో ఆ భగవంతుడు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన రేణి కుంట్ల ప్రవీణ్.
వీడియో జర్నలిస్ట్ పులిపాక శ్రీనివాస్ మరణం వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల ప్రవీణ్ బుధవారం భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.
నిరుపేద వీడియో జర్నలిస్టుకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పీఎం శ్రీ పాఠశాలల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

■ రాష్ట్రస్థాయి పోటీలకు పలువురు విద్యార్థుల ఎంపిక

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:వరంగల్ జిల్లా పరిధిలోని 16 పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించి జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్, ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలను బుధవారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అధికారులుఅభినందించారు.మాక్ పార్లమెంట్‌లో నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన కె. హాసిని ప్రథమ,నెక్కొండ టీఎస్ఆర్ఐఎస్ పాఠశాలకు చెందిన సుధాక్షి ద్వితీయ బహుమతి సాధించారు. స్పెల్ బీ విభాగంలో నెక్కొండకు చెందిన ఈ. వెన్నెల ప్రథమ, బుధరావుపేట టీజీఎంఎస్‌కు చెందిన బి. మనోజ్ ద్వితీయ బహుమతి పొందారు. జానపద నృత్యంలో నరేంద్రనగర్ జెడ్పీహెచ్ఎస్ ప్రథమ,వంచనగిరి టీజీఎంఎస్ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.ఆర్ట్, డ్రాయింగ్ విభాగంలో బుధరావుపేటకు చెందిన సి. హెచ్. తేజస్వి ప్రథమ,



పర్వతగిరికి చెందిన ఝాన్సీ ద్వితీయ బహుమతి సాధించారు.క్రాఫ్ట్ విభాగంలో గవిచర్లకు చెందిన ఎస్.మనస్విని ప్రథమ, నెక్కొండకు చెందిన బి.తేజశ్రీ ద్వితీయ బహుమతి పొందారు. సంగీతం, వయోలిన్ తదితర విభాగాల్లోనూ విద్యార్థులు బహుమతులు సాధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్,అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎం. మహేష్ నాయక్, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, మండల విద్యాధికారి వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బర్ల కుమార్ నానమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న పుట్ట మధూకర్



రామగిరి జోర్దార్ ప్రతినిధి:రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో రామగిరి మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి బర్ల కుమార్ నానమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాపరబోయిన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, పుల్లెల కిరణ్, దామెర శ్రీనివాస్, రౌతు సత్తయ్య, మహేందర్, బొంగోని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు అభివృద్ధి చెందాలంటే తీగల కవితను భారీ మెజారిటీతో గెలిపించండి



■ మళ్లీపూడి సతీష్ విజ్ఞప్తి.

ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో న్యూస్ చింతూరు:గిరిజన ప్రాంతమైన చింతూరు మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, విద్యా-వైద్య రంగాల సమూల మార్పు, కోసం కూటమి ప్రభుత్వం అభ్యర్థి తీగల కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని జనసేన చింతూరు మండల నాయకులు మల్లిపూడి సతీష్ పిలుపు నిచ్చారు.
చింతూరు జెడ్పిటిసి స్థానానికి కూటమి తరపున జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీగల కవిత 'గాజు గ్లాసు' గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల ఓటర్లను, కోరారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకత్వం:
తీగల కవిత నిత్యం ప్రజల్లో ఉంటూ, కష్టసుఖాలు తెలిసిన నిబద్ధత కలిగిన నాయకురాలని,చింతూరు మండలంలో ఏజెన్సీ ప్రాంత రైతులు, గిరిజనులు, యువత, మహిళల హక్కుల సాధన కోసం ఆమె అనుక్షణం శ్రమిస్తున్నారన్నారు.ప్రజా ప్రతినిధిగా ఆమెకు అవకాశం ఇస్తే మండలాన్ని జిల్లాలోనే మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని తెలిపారు.

కూటమి విజయం -- అభివృద్ధికి మార్గం:
రాష్ట్రంలో జనసేనాని పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ అగ్ర నాయకత్వం కలిసి తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరాలంటే కూటమి అభ్యర్థి గెలుపు అత్యంత ఆవశ్యకమని వివరించారు.
మండల పరిధిలోని రహదారులు, సాగునీరు, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి కవిత గెలుపు పునాది అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

మూడు పార్టీల నాయకులకు, కార్యకర్తలకు పిలుపు:
తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు అంతా ఒకే కుటుంబంగా కలిసికట్టుగా పని చేయాలని సతీష్ పిలుపునిచ్చారు.
ప్రతీ గ్రామంలో, ప్రతీ ఇంట్లో కూటమి సంక్షేమ పథకాలను, తీగల కవిత, ఆశయాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. బూత్ స్థాయి నుంచి ప్రతి ఓటరునూ కలిసి 'గాజు గ్లాసు' గుర్తు కు ఓటు వేయాలని కోరారు.

ఇందుకూరుపేటలో హోరెత్తిన జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం

■ కోటం పోసియ్య దొరను గెలిపించాలని జనసైనికుల ప్రచారం.

ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో న్యూస్ చింతూరు:దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం బుధవారం హోరెత్తింది. జనసేన పార్టీ అభ్యర్థి కూటంపూడిపోసియ్యను గెలిపించాలని జనసైనికులు,జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జనసైనికులు, నాయకులు, గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
జనసేన నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ తిరుగుతూ పార్టీ ఆశయాలను, హామీలను,



ప్రజలకు వివరిస్తు, రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి కోటం పోసియ్య దొరకు అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.
ఈ సందర్భంగా పలువురు జనసైనికులు మాట్లాడుతూ..వర్షం పడుతున్నా వెనకడుగు వేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ఇందుకూరుపేట ప్రజల ఆదరణ, మద్దతు కోటం పోసియ్య దొరకే ఉందనే ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మహిళలు, జనసైనికులు, అభిమానులు, బారీ సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
గురువారం,
అక్టోబర్ 29 2026

పెద్దపల్లిని కరువు జిల్లాగా ప్రకటించకపోవడానికి దుద్దిళ్ల శ్రీధరే కారణం

- రైతులకు పరిహారం అందకుండా చేశారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపణ
- నీళ్లు, కరెంటు లేక పంటలు ఎండిపోతున్నా రైతుల కష్టాలు పట్టించుకోవడం లేదు
- పదేళ్లలో ఒక్క గుంట భూమి ఎండిపోయినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- ఎండిన వరి పొలాన్ని పరిశీలించిన పుట్ట మధూకర్



మంథని జోర్దార్ ప్రతినిధి:ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించిన ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకపోవడానికి మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కారణమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం మంథని మండలం మైదుపల్లి శివారులో ఎండిపోయిన వరి పొలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.పెద్దపల్లి జిల్లాను కరువు జిల్లాగా ఎందుకు ప్రకటించలేదో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక, సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల కష్టాలను గుర్తించి ఆదుకోవాల్సిన సమయంలో వారిపై మంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని విమర్శించారు.ఇటీవల ముత్తారం మండలంలో ఓ రైతు ఎండిన పొలాన్ని చూపిస్తూ తన ఆవేదనను వ్యక్తం చేయగా, మరికొందరు రైతులు విద్యుత్ సరఫరా సమస్యను నిరసిస్తూ కరెంటు తీగలపై బట్టలు ఆరేసి నిరసన తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. మరోవైపు, గత పదేళ్లలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంతర విద్యుత్, సాగునీరు అందించి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. పదేళ్లలో ఒక్క గుంట భూమి ఎండిపోయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు.

కరువు మండలాలుగా ప్రకటిస్తే పరిహారం అందేది.కరువు మండలాలుగా ప్రకటిస్తే రైతుల పొలాలను సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాల్సి వస్తుందనే ఆలోచనతోనే ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాను కరువు జాబితాలో చేర్చలేదని పుట్ట మధూకర్ ఆరోపించారు. అధికారుల ద్వారా తప్పుడు నివేదికలు ఇప్పించి కరువు మండలాలు లేకుండా చేశారని అనుమానం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్ర నిర్ధారణ లేదు.కరువు జిల్లాగా ప్రకటిస్తే పంట నష్టపోయిన రైతులకు ఎంతో కొంత పరిహారం అందేదని అన్నారు. ప్రతి గ్రామంలో సాగు చేసిన భూమిలో కొంత భాగం ఎండిపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చెల్లించిన పన్నుల నుంచే ప్రభుత్వం పరిహారం అందిస్తుందని, రైతులకు ఆ సహాయం అందకుండా చేయడం అన్యాయమని వ్యాఖ్యానించారు.తాము రైతుల మధ్యే ఉంటూ వారి కష్టాలను తెలుసుకుంటున్నామని, అందుకే వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని పుట్ట మధూకర్ తెలిపారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని, నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ రైతులకు క్షమాపణ చెప్పాలని, పెద్దపల్లి జిల్లాలో పంట నష్టాన్ని సమగ్రంగా పరిశీలించి కరువు పరిస్థితులపై తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించిన టీఎస్ఎస్ కళాబృందం



జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచనలతో జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామంలో టీఎస్ ఎస్ కళాబృందం సభ్యులు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాకారులు తమ ఆటపాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా రైతులు, గ్రామ పెద్దలు, ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, పొలాల వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కళాకారులు సూచించారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నీటి సంరక్షణ, విద్యుత్ ఆదా ఎంతో ముఖ్యమని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని వివరించారు.అలాగే పశువులు, గొర్రెలు, మేకలు, పక్షులకు తగినంత నీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పరిసరాల్లో, పొలాల సమీపంలో పశువులు, పక్షుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని రైతులు, గ్రామ ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగ కళాకారులు హజరత్, రాహుల్, కేశవులు తమ ఆటపాటలు, మాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు, మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విద్యుత్ శాఖ అధికారులు, పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే ప్రతి అక్షరం ఒక ప్రేరణ!

మెరుగు పెట్టని వజ్రానికి మిలమిలల మెరుపులెక్కడ?
కలలు కనని కళ్లలో కొత్త లోకాల జాడలెక్కడ?

మంటల్లో కాలనిదే బంగారానికి మహిమాన్వితమైన విలువెక్కడ?
నిన్నటి ఓటమిని చూసి నేటి ప్రయత్నాన్ని ఆపేస్తే, నిన్నటి గాయాలను తలచి రేపటి అడుగులను వెనక్కి వేస్తే,

అలలు లేని సంద్రానికి అందమైన అలజడులెక్కడ?
నీ జీవిత చరిత్రలో విజయానికి చోటెక్కడ?

ఎదురుగాలిని ఎదురించని పడవకు గమ్యాన్ని చేరే ధైర్యమెక్కడ?

కాలం నీకోసం ఆగదు...
అవకాశం తలుపు తట్టక నిలవదు....
గడిచిపోయిన క్షణం తిరిగిరాదు...కానీ నీ సంకల్పం మేల్కొంటే అసాధ్యమంటూ మిగిలేదెక్కడ?

ఎన్ని సార్లు మునిగితేనేం లోతుల రహస్యం తెలియనిదే,
ఎన్ని సార్లు పడితేనేం లేచి నడవడం నేర్చుకోనిదే జీవితానికి పరమార్థమెక్కడ?

వజ్రం మెరవాలంటే సానబెట్టాలి....
మొక్క ఎదగాలంటే నేల చీల్చాలి.....
నది సాగాలంటే అడ్డంకులు దాటాలి.....
మనిషి ఎదగాలంటే తనలోని బలహీనతలను జయించాలి!

కష్టాల కడలిలో ఈదకుండా కన్నీటి విలువ తెలిసేదెక్కడ?
ఓటమి గాయాలను మోయకుండా గెలుపు తీపి తెలిసేదెక్కడ?
నిప్పుల కొలిమిలో నలగకుండా వ్యక్తిత్వానికి పదునెక్కడ?

నీ మీద నీకు నమ్మకం ఉన్నప్పుడు....
నీ అడుగుల్లో అలుపెరుగని పట్టుదల ఉన్నప్పుడు.....
నీ గుండెల్లో గెలవాలనే కసి ఉన్నప్పుడు...

సంకల్పమే నీ ఆయుధమైతే సాధించలేనిదంటూ ఏదుంది?
పట్టుదలే నీ ప్రాణమైతే విజయం నీ దరికి రాకుండా ఉంటుందా?
లక్ష్యమే నీ ఊపిరైతే నీ విజయానికి హద్దెక్కడ?

నీ గమ్యానికి అడ్డెక్కడ?
నీ జీవితంలో అసాధ్యమెక్కడ?

పుస్తకాలు చదివినంత మాత్రాన పండితుడైన ప్రయోజనమెక్కడ?
చదివిన చదువు సమాజానికి చేయూతనివ్వని పక్షంలో ఆ విద్యకు సార్థకతెక్కడ?

ఎన్ని డిగ్రీలు చేతిలో ఉన్నా మానవత్వం గుండెలో లేనప్పుడు విలువెక్కడ?
ఎన్ని మెట్లు అధిరోహించినా విలువలనే పునాదులు లేనప్పుడు, ఆ ఉన్నత శిఖరాలకు అర్థమెక్కడ?

ప్రేరణ లేని ప్రయాణంలో ప్రగతి పథానికి వెలుగెక్కడ?
ఆత్మవిశ్వాసం లేని మనసులో ఆశయాల మొలకలెక్కడ?



దేశిని శ్రీధర్ గౌడ్ (హనుమకొండ)

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు బహిరంగ క్షమాపణలు



- దళిత సంఘాల ఫిర్యాదుతో స్పందించిన బీజేపీ నాయకుడు గంగిశెట్టి రాజు
- సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన
- అంబేద్కర్ జోలికొస్తే సహించేది లేదని దళిత, ప్రజా సంఘాల హెచ్చరిక

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై, ఆయన రచించిన రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఓ బీజేపీ నాయకుడిపై దళిత సంఘాల నాయకులు హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన బీజేపీ నాయకుడు గంగిశెట్టి రాజు, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటిస్తూ బహిరంగంగా క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు గంగిశెట్టి రాజు సోషల్ మీడియా ద్వారా చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప మహానుభావుడని పేర్కొన్నారు. అనుకోకుండా, అనివార్య కారణాల వల్ల అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేశానని, వాటిని వెనక్కి తీసుకుంటున్నానని తెలిపారు. తన వ్యాఖ్యల వల్ల మనస్తాపానికి గురైన దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులకు క్షమాపణలు చెబుతున్నట్లు బహిరంగ ప్రకటన విడుదల చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా జాగ్రత్త పడతానని హామీ ఇచ్చారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు..

మరోవైపు, ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు హుజూరాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహం సమీపంలో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను, దళిత సంఘాలను, ప్రజా సంఘాలను కించపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను గౌరవించాలని,

సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచందర్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, పోలిపాక సమ్మయ్య, తునికి సమ్మయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్‌లో మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



- మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:వికాస తరంగిణి ట్రస్ట్ ఆధ్వర్యంలో సిద్దాపూర్ గ్రామంలో మహిళలకు ఉచితంగా హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు,ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోక్క హరీష్,కార్యదర్శి యాదగిరి,ఏపీఎం నారాయణ,సీ సీ అరుణ, భిక్షపతి,పరమేశ్వర్,గ్రామ సంఘాల అధ్యక్షులు,మహిళలు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం

హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:28 అక్టోబర్ 2026 న హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత లక్ష్మర్ బజార్ హనుమకొండ పాఠశాలలో ఈ-వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఉమా మరియు ఎకో క్లబ్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు తమ ఇళ్ల నుంచి తీసుకువచ్చిన ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను పాఠశాలలోని సేకరణ కేంద్రంలో వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ..ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి వివరించారు.

ఈ-వ్యర్థాలను సరైన విధంగా సేకరించడం, తిరిగి వినియోగించడం మరియు పునర్వినియోగ ప్రక్రియ ద్వారా రీసైక్లింగ్ చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు.



సాగు భూమిని కాపాడుకోవాలి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

- రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు జి. శివనాగిరెడ్డి సూచన

చిన్న తాండ్రపాడు,(జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో బుధవారం 'కేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు అలంపూర్ జి. శివనాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు సాగు భూమిని కాపాడుకునే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని, తద్వారా నేల సారాన్ని పరిరక్షించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.



వానాకాలంలో సాగు చేసిన పంటల అనంతరం మిగిలే పంట అవశేషాలను నేలలో కలియదున్నాలని లేదా పశువుల మేతగా వినియోగించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పంట అవశేషాలను తగలబెట్టకూడదని, వాటిని కాల్చడం వల్ల నేలలోని సారవంతమైన గుణాలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులకు వివరించారు. అనంతరం నౌరోజీ క్యాంపు గ్రామంలో వరి పంటకు సంబంధించి క్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో ఆశించే వివిధ తెగుళ్లు, పురుగుల గురించి రైతులకు అవగాహన కల్పించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ఈ కార్యక్రమం లో అయిజ మండల వ్యవసాయ అధికారి కె. జనార్దన్, చిన్న తాండ్రపాడు క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారులు విజయ్ కుమార్, వేణు సోం పురం, వ్యవసాయ విస్తరణాధికారి నవీన్ కుమార్, గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూంపురం పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:జోగులాంబ గద్వాల జిల్లా: జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి కె. విజయలక్ష్మి భూంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్), ప్రాథమిక పాఠశాల (పీ.ఎస్.)లను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎస్, ఏఎక్స్ఎల్ కార్యక్రమాల పనితీరు, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, పదో తరగతి విద్యార్థుల ప్రగతి, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, పాఠశాల అభివృద్ధి కోసం సొంత నిధులతో నిర్వహిస్తున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న జడ్పీహెచ్ఎస్ భూంపురం ప్రధానోపాధ్యాయులు (ఎఫ్ఏసీ) ఎం. భీమేశ్వర్ రెడ్డిని అభినందించారు.అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి అంశాలపై ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో భూంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత పాల్గొన్నారు.

ఇంద్రవెల్లిలో నిర్వహించే పొంచ జన్య

బహిరంగ సభను విజయవంతం చేయండి



■ మాజీమంత్రి బోడ జనార్ధన్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:అక్టోబర్ 30న ఇంద్రవెల్లిలో నిర్వహించే పొంచ జన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాజీ మంత్రి, టిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బోడ జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.

బుధవారం బహిరంగ సభ గోడ ప్రతులను విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన, ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేకపోయిందని, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని, ఆ మోసాలను వివరించడానికే భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, బహిరంగ సభకు టిఆర్ఎస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత, ముఖ్య అతిథిగా హాజర వుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం శెట్టి సాజన్, బెల్లంపల్లి ఇంచార్జ్ బండారి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు శశికాంత్, స్వరాజ్ మహంతి, కార్తీక్, శ్రీనాథ్, రేవంత్, శ్రావణ్, సల్ల సాయి ప్రేమ్, ఇందూర్ సాయి, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న

సదుపాయాలను,మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి



■ బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వ గురుకుల హాస్టల్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను మెనూ ప్రకారం నాణ్యమైనవి అందించాలని, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి రమేష్ బాబు అన్నారు.

బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి ప్రభాకర్ తో కలిసి, స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల, (బాలికల -1)ను ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విద్యార్థినులకు అందిస్తున్న వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, తాగునీరు, పారిశుద్ధ్యం, హాస్టల్ నిర్వహణ, విద్యాబోధన తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని, విద్యార్థినీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థినీలు తమకు అందుతున్న వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని, అధ్యాపకులు చక్కగా విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ,విద్యార్థినుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మెరుగైన వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గురుకుల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలపై నిరంతరం దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవసాని ఆనంద్, దుబాసి వెంకటస్వామి, ఎస్.కె వాజిద్, పోచంపల్లి హరీష్, ఎండి వజీయార్, దాసరి రాజలింగు, అరకొండ మొండి, ఎండి ఆసిఫ్, యూనిస్,తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

■ నేరానికి ఉపయోగించిన కత్తి స్వాధీనం

హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.నిందితుడి నుంచి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. వంగఅ హాడ్ గ్రామానికి చెందిన ముస్కు సంతోష్ (22) అదే గ్రామానికి చెందిన ముస్కు వినోద్ (40) మధ్య గత కొంతకాలంగా పాత కక్షలు ఉన్నాయి.ఈ నెల 21న దుర్గామాత విగ్రహ ఊరేగింపు జరుగుతుండగా ఇద్దరి మధ్య వివాదం చోటు చేసుకుంది.

ఈ క్రమంలో సంతోష్ కత్తితో వినోద్‌ను చంపుతానని బెదిరించడంతో ఆయన అక్కడి నుంచి పారిపోయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సంతోష్ గ్రామ శివారులోని శ్రీకృష్ణ రేకుల కంపెనీ సమీపంలో దాచిన కత్తిని తీసుకునేందుకు వచ్చిన సమయంలో సమాచారంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి,

కత్తిని స్వా ధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ చేసినట్లు హసన్ పర్తి సిఐ ఆకునూరు మహేందర్ తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్ సదాల శ్రీనివాస్ మృతి చెందడం బాధాకరం



■ సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్.

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:మంగళవారం సిద్దిపేట లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు,లారీ డీకోన్న ప్రమాదంలో మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ బెల్లంపల్లి నివాసి సదాల శ్రీనివాస్, మరణించడం బాధాకరమని, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ అన్నారు.

బుధవారం మంచిర్యాల డిపోలో శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీనివాస్ డ్యూటీలో ప్రయాణికులతో ఎంతో కలివిడిగా మాట్లాడుతూ ఉండేవాడని, సిబ్బందితో, అధికారులతో, మొహమాటం లేకుండా ముక్కుసూటిగా మాట్లాడే ఆయన ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా ఎంప్లాయిస్ యూనియన్ కు ఎంతో లోటని, శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపో ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్, గోలి శంకర్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయం

■ కోల్ ఇండియా వేతనాలు అమలెప్పుడు?

■ 13 ఏళ్లుగా అమలుకు నోచుకోని హైపవర్ వేతనాలు -

■ వేతన వ్యత్యాసం నెలకు రూ.58 వేల వరకు!

(గోదావరిఖని జోర్దార్ ప్రతినిధి)బొగ్గు బావుల్లో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. దేశంలోని తొమ్మిది రాష్ట్రాల్లో 2013లోనే అమలైన హైపవర్ వేతనాలు సింగరేణిలో నేటికీ అమలు కాకపోవడంపై కార్మిక వర్గంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన వేతనాల హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



ఓసీపీ నుంచి ఎస్టీపీపీ వరకు ఒకే దోపిడీ

రామగుండం, కొత్తగూడెం, మణుగూరు, బెల్లంపల్లి ఓపెన్ కాస్ట్ గనులు, అండర్ గ్రౌండ్ గనులు, సీహెచ్పీలు, జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ వరకు సుమారు 25 వేల నుంచి 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కోల్ ఇండియాలో లక్షన్నర మంది కార్మికులు ఇదే పని చేస్తూ రెట్టింపు జీతం తీసుకుంటుంటే, సింగరేణిలో మాత్రం కనీస వేతనాలతో వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అసలు తేడా ఎంత?

కోల్ ఇండియాలో అన్ స్కిల్డ్ కార్మికుడికి రూ. 32 వేల వరకు వస్తుంటే సింగరేణిలో రూ. 13 వేలు మాత్రమే ఇస్తున్నారు. అత్యంత నైపుణ్యం ఉన్న హైలీ స్కిల్డ్ ఆపరేటర్ కు కోల్ ఇండియాలో రూ. 83,500 వరకు వస్తుంటే, సింగరేణిలో రూ. 25 వేలతో సరిపెడుతున్నారు. అంటే నెలకు రూ. 58,500 వరకు నష్టపోతున్నారు.

కోల్ ఇండియాలో ప్రతి ఆరు నెలలకు డీఏ పెరుగుతుంది. 9% నుంచి 12% మైనింగ్ అలవెన్స్, పూర్తి హెచ్ఆర్ఏ ఇస్తున్నారు. సింగరేణిలో ఇవేవీ లేవు.

పర్మినెంట్ కార్మికులకు లక్షల్లో లాభాల వాటా ఇస్తూ, కాంట్రాక్టు కార్మికులకు రూ. 5,500 బోనస్‌తో చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు.సమాన పనికి సమాన వేతనం కోసం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని మద్దెల శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు

భారతదేశాన్ని మత్తు పదార్థాల భారీ నుండి

విముక్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

■ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల ప్రతిజ్ఞ.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:భారతదేశాన్ని మత్తుపదార్థాల నుండి విముక్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి, అవగాహన కల్పించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

బుధవారం బెల్లంపల్లి పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే మత్తు పదార్థాల వాడకం, నిర్మూలన పై అవగాహన ర్యాలి నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మత్తు పదార్థాలనుండి యువతను కాపాడడం కొరకు నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టారని అందులో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్, ఆదేశానుసారం బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులందరితో ప్లే కార్డ్స్ పట్టుకొని, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం మత్తు పదార్థాల నిర్మూలన పై ప్రతిజ్ఞ చేపించారు.



అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ అంజయ్య ఈ సందర్భంగా పరుగులు వక్తలు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశమని, ఈరోజు యువతను నిర్వీర్యం చేయడానికి మనకు తెలియకుండానే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్షణిక ఆకర్షణకు లోనై మత్తు పదార్థాలను స్వీకరిస్తూ ఆ మత్తులోనే జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారనీ, బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు వ్యసనాలకు లోను కాకుండా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్యం సాధించడానికి చదవడం, క్రీడల్లో పాల్గొనడం, యోగ, ధ్యానం, వాటి ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు.భారతదేశంను మత్తు పదార్థాల నుండి విముక్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించి మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ,

నిర్మూలించడం కోసం ఒక ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు గజెల్లి మోహన్, సూరం లక్ష్మీనారాయణ, వేల్పుల రాజేందర్, అధ్యాపకులు, పోలీసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల సమస్యలపై తక్షణమే

స్పందించిన ముఖ్యమంత్రి గారు

■ లాకింగ్ ఎత్తివేతపై మిల్లర్ల హర్షం మరియు ప్రత్యేక కృతజ్ఞతలు

కరీంనగర్ / జోర్దార్ ప్రతినిధి:రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు మరియు ధాన్యం, బియ్యం డెలివరీలో నెలకొన్న ఇబ్బందులపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తక్షణమే స్పందించారు. మిల్లర్ల విన్నపాన్ని పరిశీలించి బ్లాకింగ్ / లాకింగ్ సిస్టమ్‌ను ఎత్తివేసి బియ్యం డెలివరీకి అనుమతులు ఇచ్చే దిశగా సానుకూలంగా స్పందించినందుకు రాష్ట్ర రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం మరియు మిల్లర్లు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ముఖ్యమంత్రి గారి నిర్ణయంతో చేకూరే ప్రయోజనాలు:

ప్రభుత్వం వద్ద నిల్వ చేసిందకు మిల్లర్ల వద్ద ఉన్న సన్న రకం ధాన్యం మరియు ధాన్యాన్ని తెలంగాణ స్టేట్ ఫుల్ కింద సన్నబియ్యాన్నిసేకరించి, ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేయడం వల్ల ప్రభుత్వానికి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుంది.

లాక్ ఓపెన్ చేయడం ద్వారా ధాన్యం దుర్వినియోగం కాకుండా మరియు అక్రమ మార్గాల్లో సొమ్ము చేసుకునే అవకాశాలకు చెక్ పడుతుంది.

నీటి కొరత మరియు బాయిల్డ్ రైస్ సమస్య పరిష్కారం:

రాబోయే రోజుల్లో నీటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, లాకింగ్ తొలగించి బియ్యం డెలివరీకి అనుమతించడం వల్ల మిల్లింగ్ ప్రక్రియ వేగవంతమవుతుంది.

ఉపాధి మరియు పరిశ్రమ రక్షణగా ఉంటుంది.

ఓ పి ఎమ్స్ ను సత్వరమే అన్‌బ్లాక్ చేయడం వల్ల ఈ రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీపై ఆధారపడి బతుకుతున్న వేలాది మంది కార్మికులకు, మిల్లర్లకు ఊరట లభించినట్లవుతుంది.

తమ సమస్యను సత్వరమే గ్రహించి, గ్రామీ ఓపి ఎమ్స్ లాకింగ్ తొలగించడానికి అనుమతులు ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి రైస్ మిల్లర్ల తరపున కరీంనగర్‌కు చెందిన కాచం శ్రీనివాస్ మరియు ఇతర మిల్లర్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

వెల్ డన్..రఘునందన్

పౌర సరఫరాల శాఖ డి టి కి ప్రశంస

విధి నిర్వహణ లో..నిజాయితీ కలిగిన బరాబర్ ఆఫీసర్ అని ప్రూవ్ చేసుకుంటున్నావు.వెల్ డన్ రఘునందన్ అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ డి టి మాచన రఘునందన్ ను పౌర సరఫరాల శాఖ ఓ ఎస్ డి శ్రీధర్ రెడ్డి ప్రశశీసిశీరు. బుధవారం నాడు రఘునందన్ పాలకుర్తి లో.. మాట్లాడుతూ..రైస్ మిల్లు ల్లో ధాన్యం మాయం ఐతే..పోలీసు ల కు ఫిర్యాదు చేయాలని తమకు ఇటీవల జరిగిన రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు అవగాహన శిక్షణ కార్యక్రమం లో చెప్పారని రఘునందన్ వివరించారు.ఈ క్రమం లో నే.. పాలకుర్తి వావిలాలలో ఉన్న రైస్ మిల్లు లో.. రెండు సార్లు జరిపిన తనిఖీ ల సందర్భంగా కొన్ని ధాన్యం బస్తాలు మాయం అయినట్టు గ్రహించామని.ఈ విషయాన్ని పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు తెలుపగా..వెంటనే పోలీసుల



కు ఫిర్యాదు చేయమని సూచించారని రఘునందన్ అన్నారు.ఈ మేరకు పాలకుర్తి పోలీసులకు మంగళవారం నాడు ఫిర్యాదు చేయగా.. వెల్ డన్ రఘునందన్..మంచి పని చేశారు అని కితాబు నిచ్చినట్టు "మాచన"సంతోషం వ్యక్తం చేశారు

పిల్లలకు తలలో పేలు ఎలా ఏర్పడుతాయి

తొలగేందుకు ఏం చేయాలి..?



పిల్లలకు తలలో పేలు ఉండటం అపరిశుభ్రతకు సంకేతం కాదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పేలు ఉన్న పిల్లలను అవమానించడం, పాఠశాలకు రాకుండా చేయడం వల్ల వారిలో అనవసరమైన ఆందోళన, చిన్నచూపు ఎదురవుతాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ప్రీ-స్కూల్‌లలో చదివే పిల్లల్లో తల పేలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి మనుషుల తలపై మాత్రమే జీవిస్తూ, తల చర్మాన్ని కుట్టి రక్తాన్ని ఆహారంగా తీసుకుంటాయి. ఆడ పేలు తల చర్మానికి దగ్గరగా వెంట్రుకలకు గుడ్లను గట్టిగా అంటిస్తాయి. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది రోజుల్లో అవి పొదుగుతాయి. పేలు ఎగరలేవు, దూకలేవు. పిల్లలు దగ్గరగా కూర్చున్నప్పుడు లేదా తలలు తగిలినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. టోపీలు, దువ్వెనలు వంటి వస్తువులను పంచుకోవడం ద్వారా వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, ఇది తక్కువగా జరుగుతుంది. తల పేలు ఇతర వ్యాధులను వ్యాపింపజేయవని కూడా నిపుణులు చెబుతున్నారు.

ఈ లక్షణాలు కనిపిస్తుంటే..

పిల్లలు తరచూ తల గోక్కుంటుంటే పేలు ఉన్నాయేమో పరిశీలించాలి. పేల లాలాజలానికి శరీరం స్పందించడం వల్ల దురద వస్తుంది. గతంలో పేలు లేని పిల్లల్లో ఈ స్పందన ఏర్పడడానికి నాలుగు నుంచి ఆరు వారాలు పడుతుంది. అందువల్ల దురద మొదలయ్యే సమయానికి తలలో పేలు కొంతకాలంగా ఉండే అవకాశం ఉంది. పేలు వేగంగా కదులుతూ వెలుతురును తప్పించుకుంటాయి కాబట్టి వాటిని గుర్తించడం కష్టమవుతుంది. చెవుల వెనుక, మెడ వెనుక భాగంలో వెంట్రుకలను జాగ్రత్తగా పరిశీలించాలి. పేల గుడ్లు వెంట్రుకలకు గట్టిగా అంటుకుని ఉంటాయి; చుండ్రులా సులభంగా రాలిపోవు. పిల్లలకు పేలు ఉన్నట్లు నిర్ధారణ అయితే ఇంట్లోని ఇతర సభ్యులను కూడా పరీక్షించాలి. పేలు ఉన్నవారితోపాటు, వారితో ఒకే మంచంపై నిద్రించే వ్యక్తులకు కూడా అవసరమైతే చికిత్స చేయాలని వైద్య మార్గదర్శకాలు సూచిస్తున్నాయి.

వైద్య చికిత్స అవసరం..

పేలను తొలగించేందుకు పలు చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల వయస్సును బట్టి పెర్మెత్రిన్ లోషన్, పైరెత్రిన్స్ కలిగిన షాంపూ, ఐవర్‌మెక్టిన్ లోషన్ వంటి మందులను వైద్యుల సూచన మేరకు ఉపయోగించవచ్చు. కొన్ని మందులు జీవించి ఉన్న పేలను చంపినా గుడ్లను పూర్తిగా నాశనం చేయలేవు. అందువల్ల మందు వాడిన తర్వాత సన్నని దంతాలున్న దువ్వెనతో వెంట్రుకలను జాగ్రత్తగా దువ్వి పేలు, గుడ్లను తొలగించాలి. కొన్ని చికిత్సలను తొమ్మిది నుంచి పది రోజుల తర్వాత మళ్లీ చేయాల్సి వస్తుంది. మందులు పనిచేయకపోతే, పేలు మళ్లీ సోకితే లేదా వాటిలో మందులకు నిరోధకత ఏర్పడితే వైద్యులను సంప్రదించాలి. అవసరాన్ని బట్టి మలాథియాన్, స్పినోసాడ్ వంటి ఇతర మందులను సూచిస్తారు. వేడి గాలి, నూనెలు, మయోనైజ్ వంటి ఇంటి చిట్కాలు పేలను సమర్థంగా నిర్మూలిస్తాయని నిరూపించే ఆధారాలు పరిమితంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మందులను స్వయంగా ఎంచుకోవడం కంటే పిల్లల వయస్సు, ఆరోగ్య పరిస్థితికి తగిన చికిత్సను వైద్యుల సలహాతో తీసుకోవడం ముఖ్యం

ఎండలు మండుతున్నాయి - ఆర్టీసీ ఏసీ సర్వీసులు పెంచాలని ప్రయాణికుల డిమాండ్

హైదరాబాద్:ఎల్?నినో ప్రభావంతో కరవు, ఎండల తీవ్రత పెరుగుతుండటంతో వ్యవసాయ రంగంతో పాటు ఆర్టీసీ బస్సులపై ప్రభావం చూపుతోంది. ప్రతి ఏటా ఈ సమయానికి చలిగాలులు మొదలవ్వాలి. కానీ ఎండల తీవ్రతతో ప్రజలు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. మరి ముఖ్యంగా ఐటీ ఉద్యోగులతో పాటు, సాధారణ ప్రయాణికులు సైతం ఏసీ బస్సుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్?లో 90కి పైగా ఏసీ బస్సులు (పుష్పక్ బస్సులతో కలిపి) నడుపుతుండగా మరిన్ని సర్వీసులు నడపాలంటూ ప్రయాణికులు కోరుతున్నారు.పెరుగుతున్న ఉష్ణోగ్రతఅక్టోబరు నుంచి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి వరకు ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఆర్టీసీ గతంలో ప్రవేశపెట్టిన 30 శాతం టికెట్ ధరలు తగ్గింపుతో ఆక్సుపెన్సీ 60 శాతం నుంచి 85 శాతానికి పెరిగింది. ఏసీ బస్సుల్లో ఈ పథకం వర్తింపజేస్తే ఎక్కువ మందిని ఆకర్షించే వీలుంటుంది.రద్దీకి సరిపోని ఆర్టీసీ బస్సులుగచ్చిబౌలి, హైటెక్? సిటీ, మాదాపూర్ వైపు ప్రయాణించే టెక్కీలు ట్రాఫిక్ ఇబ్బందులు, ఉక్కపోత నుంచి తప్పించుకోవడానికి ఎలక్ట్రిక్ ఆధారిత ఈ-మెట్రో ఏసీ బస్సులనే మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నారు.



ప్రస్తుతం నగరంలో 90కిపైగా ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు ఎయిర్‌పోర్టు లైనర్లతో కలిపి, 275కి పైగా మెట్రో డీలక్స్ బస్సులు నిత్యం 1000కి పైగా ట్రిప్పులు నడుపుతున్నా రద్దీకి అవి సరిపోవడం లేదు.ఏసీ బస్సులు సంఖ్య పెంచాలని డిమాండ్ప్రస్తుతం కోఠి, సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్ శివార్ల నుంచి ఐటీ కారిడార్?కు కనెక్ట్? అయ్యే రూట్లలో ఏసీ బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయాలు, విద్యాసంస్థల సమయాల్లో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలో శివారు ప్రాంతాల నుంచి ఐటీ జోన్లకు నేరుగా ఒకే బస్సు ఉండేలా సర్వీసులను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో కూడా ఏసీ బస్సుల సంఖ్యను పెంచాలని ఐటీ ఉద్యోగులు చెబుతున్నారుట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, పార్కులు, హరితహారం మొక్కల సంరక్షణ వంటి పనులకు ఈ నీటిని ఉపయోగించేలా ప్రజలను, సంస్థలను ప్రోత్సహించనున్నారు.

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు.. కీలక శాఖలకు కొత్త అధికారులు



హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణ ప్రభుత్వం పాలనా యంత్రాంగంలో కీలక మార్పులు చేపట్టింది. పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ బదిలీలు, పోస్టింగులకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. జయేష్ రంజన్‌కు పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించగా.. వికాస్ రాజ్‌కు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. నవీన్ మిట్టల్‌కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలు అప్పగించింది. శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ, ఏ.వాణి ప్రసాద్‌కు క్రీడలు, హెరిటేజ్ తెలంగాణ బాధ్యతలు కేటాయించింది. రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించగా, కె. ఇలంబర్తిను రవాణా శాఖ కార్యదర్శిగా నియమించింది.ఇతర మార్పుల్లో భాగంగా సర్ఫరాజ్ అహ్మద్‌కు జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలు అప్పగించారు. శ్రుతి ఓజాకు మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల బాధ్యతలు కేటాయించారు. ముషర్రఫ్ అలీ ఫారూఖీకి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ సంగీత సత్యనారాయణను మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమించారు. జితేష్ వి. పాటిల్‌కు టీజీఎస్పీడీసీఎల్, టీజీఆర్ఈడీసీఓ బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేరుతో ఉత్తర్వులు విడుదలయ్యాయి.

హైదరాబాద్‌లో దుర్గామాత ఊరేగింపుపై కోడిగుడ్ల దాడి.. కేసు నమోదు



హైదరాబాద్, అక్టోబర్ 28: మాదన్నపేటలో దుర్గామాత ఊరేగింపుపై కోడిగుడ్లతో దాడి చేసిన ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 25న దుర్గామాత ఊరేగింపు జరుగుతున్న సమయంలో ఓ ఇంటి నుంచి కోడిగుడ్లు పడినట్లు అశ్విన్ కుమార్ పోలీసులకు ఫిర్యా దు చేశారు. హౌస్ నంబర్ 17-2-714/13 నుంచి కోడిగుడ్లు పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మదన్నపేట పోలీసులు 196(2), 299 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.మరోవైపు.. మదన్నపేట పోలీస్ స్టేషన్‌లో యాకుత్‌పుర ఎమ్మెల్యే హంగామా చేసినట్లు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. విచారణ నిమిత్తం పోలీసులు తీసుకొచ్చిన నలుగురు అనుమానితులను ఎమ్మెల్యే బలవంతంగా వెంట తీసుకెళ్లినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుల దర్యాప్తునకు ఆటంకం కలిగించడంపై హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేసు విచారణలో ఉన్న అనుమానితులను ఎమ్మెల్యే ఎలా తీసుకెళ్తారని ప్రశ్నిం చాయి. ఈ పరిణామాలతో కేసు దర్యాప్తు ఏ మలుపు తిరుగుతుందనే అంశంపై చర్చ జరుగు తోంది. అయితే.. ఈ ఆరోపణలకు సంబంధించి పోలీసుల అధికారిక స్పందన తెలియాల్సి ఉంది.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది : కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్ : మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారన్న హరీశ్ కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తా రని ప్రశ్న మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండి పడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జె న్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శిం చారు. హైదరా బాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం



చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు.ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. “కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది” అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

మేడి అఖిల్ హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో పరారీలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టెక్నికల్ టీమ్ సహకారంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషించి కేసును ఛేదించినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడిం చారు. నమ్మదగిన సమాచారం మేరకు లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ అఖిల తన సిబ్బందితో కలిసి కొత్త గూడెం బస్‌స్టాండ్ సమీపంలో నిందితులు దం త్యాల గణేష్ అలియాస్ గని, సిరిపురం సాత్విక్ అలియాస్ చిన్ను, ముద్దంగుల వెంకటేష్ అలియాస్ చిన్ని, తరాల ప్రదీప్‌ను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. గతంలో జరిగిన గొడవలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ప్రధాన నిందితులుగా పేర్కొన్న గణేష్, సాత్విక్‌లు అఖిల్‌పై పగ పెంచుకుని హత్యకు పథకం రచించారు. ఇందులో భాగంగా మద్యం తాగిస్తామని నమ్మించి అఖిల్‌ను ఎదురుగడ్డ గ్రామంలోని రేకుల షెడ్డు సమీపంలోని ఖాళీ ప్రదేశానికి




తీసుకెళ్లారు. 19.10.2026 తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గణేష్ కత్తితో అఖిల్ మెడపై పలుమార్లు పొడిచి, సిమెంట్ ఇటుకతో ముఖంపై దాడి చేయగా, సాత్విక్ కూడా సిమెంట్ ఇటుకతో దాడి చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ దాడిలో అఖిల్ మృతి చెందాడు. ఈ హత్యకు సంబంధించి మిగిలిన నిందితులు సైతం ముందస్తు పథకంలో భాగంగా సహకరించినట్లు, మద్యం కొనుగోలు తదితర అవసరాల కోసం ఫోన్‌పే ద్వారా నగదు లావాదేవీలు జరిగినట్లు విచారణలో గుర్తించారు. నిందితుల వద్ద నుండి మూడు సెల్‌ఫోన్లు, ఫోన్ పే లావాదేవీలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను పోలీసులు రికవరీ చేశారు. హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ.. వ్యక్తిగత కక్షలు, పాత గొడవల కారణంగా హింసాత్మక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నచిన్న వివాదాలను పెద్దవిగా చేసుకొని నేరాలకు పాల్పడవద్దని, సమస్యలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎంతకాలం పరారీలో ఉన్నా సాంకేతిక ఆధారాలు, పోలీసుల దర్యాప్తు ద్వారా గుర్తించి చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.ఈ కేసులో నిందితుల పాత్ర, ఆర్థిక లావాదేవీలు, ఇతరుల ప్రమేయం తదితర అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితులపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో టెక్నికల్ టీమ్ సహ కారం కీలకంగా నిలిచిందని డీఎస్పీ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అఖిల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన బంజారాహిల్స్ ఎస్ఐ

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికా రులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయా డు. ఓ కేసులో సహాయం చేసేందుకు ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆయనపై ఆరోప ణలు ఉన్నాయి.వివరాల్లోకి వెళితే.. బం జారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న విజయ్, ఓ ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. దీనిపై బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం, బుధవారం ఫిర్యాదుదారుడి నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఎస్ఐ విజయ్‌ను పట్టుకున్నారు.పోలీస్ స్టేషన్‌లోనే ఈ ఘటన జరగడంతో కలకలం రేగింది. ఏసీబీ అధికారులు వెంటనే ఎస్ఐ విజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం తమ కార్యాలయానికి తరలించారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



ఈ నెలాఖరున దాన కిశోర్ పదవీ విరమణ.. గవర్నర్ స్పెషల్ సీఎస్‌గా పునర్నియామకం



హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిశోర్‌ను గవర్నర్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వం పునర్నియమించింది. పదవీ విరమణ తర్వాత కూడా ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది.1996 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాన కిశోర్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన సేవలను పదవీ విరమణ అనంతరం కూడా వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జీఏడీ జీఓ ఆర్టీ నంబర్ 1554ను విడుదల చేసింది.ప్రస్తుతం గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న దాన కిశోర్‌ను అదే పదవిలో పునర్నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను ప్రత్యేకంగా జారీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

అర్నబ్ తుపాను ఎఫెక్ట్: తెలంగాణకు భారీ వర్ష సూచన.. రైళ్లు, విమానాల రద్దు

హైదరాబాద్:అర్నబ్ తుపాను ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తెలంగాణలోని 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ శంషాబాద్ నుంచి పలు విమాన సర్వీసులు రద్దు దక్షిణ మధ్య రైల్వే 11 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటన ప్రయాణికులు రైళ్ల సమాచారం తెలుసుకోవాలని అధికారుల సూచన అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో జనజీవనంపై ప్రభావం పడుతోంది. తెలంగాణలో బుధవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.తుపాను కారణంగా రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సోమవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విజయవాడ, విశాఖపట్నం వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. తుపాను పరిస్థితుల కారణంగానే విమానాలను రద్దు చేసినట్లు జీఎంఆర్



వర్గాలు ప్రకటించాయి. ఈ పరిస్థితి మరో రెండు రోజుల పాటు కొనసాగవచ్చని విమానాశ్రయ అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు, దక్షిణ మధ్య రైల్వే కూడా అప్రమత్తమైంది. కోస్తాంధ్ర, తూర్పు తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహి ంచారు. ముందుజాగ్రత్త చర్యగా 11 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రద్దయిన రైళ్లలో ఫలక్‌నుమా, గోదావరి, విశాఖ, గౌతమి, కోకనాడ, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందు రైళ్ల ప్రస్తుత స్థితిని ఐఆర్‌సీటీసీ, ఎన్‌టీఈఎస్ వంటి అధికారిక యాప్‌లలో సరిచూసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

ప్రతి ఒక్కరూ రైతులకు అండగా నిలవాలి



అమరావతి, అక్టోబర్ 28:

ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పంటల సంరక్షణపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామస్థాయి వ్యవసాయ సహాయకుడి నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ రైతులకు అండగా నిలవాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, కోసిన ధాన్యం, నిల్వలు దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేయాలని తెలిపారు. వాతావరణం అనుకూలించిన వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకోవాలని మంత్రి ఆదేశించారు.

నీటమునిగిన పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని.. పొలాల్లో నిలిచిన నీటిని తొలగించాలని మంత్రి తెలిపారు. తుఫాన్ అనంతరం పంటల పునరుద్ధరణకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని రైతులకు అందించాలన్నారు. గ్రామాలవారీగా, పంటలవారీగా, రైతులవారీగా నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని వెల్లడించారు. . క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

నామినేషన్ల గడువు పొడిగింపునకు సుప్రీంకోర్టు విముఖత

అమరావతి :స్థానిక ఎన్నికలను వాయిదా వేయించాలన్న వైఎస్సార్సీపీ ఉచ్చులో పడబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కొన్ని రాష్ట్రాల్లోని రాజకీ యాలను కోర్టులకు దూరంగా ఉంచడం మంచి దని విచారణ సందర్భంగా వైఎస్సార్సీపీ న్యాయ వాదిని ఉద్దేశించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్సార్సీపీ వేసిన పిటిషన్పై విచారించిన ధర్మాసనం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు పొడిగింపునకు విముఖత చూపించింది. ఎన్నికల నిర్వహణపై నిజనిర్ధారణ కమిషన్ వేయడానికీ నిరాకరించింది. నామినేషన్లపై వివాదం ఉంటే ఎన్నికల పిటిషన్లు దాఖలు చేసుకోవచ్చని వైఎస్సార్సీపీకి సూచించింది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ గడువును పొడిగించాలని కోరుతూ వైఎస్సార్సీపీ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్పై ధర్మాసనం ఈ నెల 21న తొలిసారి విచారించింది. శాంతిభద్రతల కారణంగా నామినేషన్లు దాఖలు చేయలేకపో యామని అభ్యర్థులెవరైనా రాష్ట్ర ఎన్నికల సంఘానికి సాక్ష్యాధారాలతో ఫిర్యాదులు చేసి ఉంటే వాటిని పరిశీలించి ఆ ప్రాంతాల్లో మాత్రం నామినేషన్ల గడువు పెంచే విషయంపై నిర్ణయం తీసుకోవాలని



ఆదేశించింది. ఆ మేర కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 18తో ముగి సిన నామినేషన్ల గడువును కొన్ని ప్రాంతాల్లో 23, 24 తేదీల వరకు పొడిగించి 25న తుది జాబితా ప్రకటించింది. ఏకగ్రీవంగా ఎన్నికైన వారి పేర్లనూ వెల్లడించి విజేతలకు డిక్లరేషన్లు అందించింది.ఏకగ్రీవాలపై అభ్యంతరం: మంగళవారం మరోసారి ఈ పిటిషన్పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. విచారణలో వైఎస్సార్సీపీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఏకగ్రీవాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. క్రితంసారి విచారణ జరిగినప్పుడు 28 పట్టణ స్థానిక సంస్థల్లోని 800 వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారని పేర్కొ న్నారు. కోర్టు ఆదేశాల తర్వాత ఎన్నికల సంఘం 3 పట్టణ స్థానిక సంస్థల్లోని 372 వార్డుల్లో మాత్రమే నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించిందన్నారు. తమ పార్టీకి చెందిన 72 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగలిగారని పేర్కొన్నారు.ఇంకా నామినేషన్లు వేయని 53శాతం నియోజకవ ఓర్గాల్లో అధికార కూటమి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారని పేర్కొన్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ 'ఇలాంటి గాలివాటు ప్రకటనల వల్ల ప్రయోజనం ఉండదు. ఏ అభ్యర్థి నామినేషన్ వేయడానికి వెళ్తే ఎక్కడ అడ్డుకున్నారో స్పష్టంగా చెప్పండి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం నామినేషన్లు గడువు పొడిగించిన తర్వాత మీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వారికి ఆల్ ద బెస్ట్? చెబుతున్నాం. వెళ్లి పోటీచేయండి. మీరు చెబుతున్న 500 మంది అభ్యర్థులు ఎక్కడా లేరు. లేని వారి కోసం ఎన్నికలను ఆపలేం' అని తేల్చిచెప్పారు. అడ్డుకున్న అభ్యర్థుల జాబితా తమ వద్ద ఉందని వైఎస్సార్సీపీ న్యాయవాది మణిందర్సింగ్ పేర్కొనగా అలాగైతే దానిపై హైకోర్టును ఆశ్రయించండి అని సీజేఐ సూచించారు. అన్నిచోట్లా సీసీ కెమెరాలు: జస్టిస్ జోయ్మల్య బాగ్చి స్పందిస్తూ నామినేషన్ వేయడానికి వెళ్తే అడ్డుకున్నట్లు అభ్యర్థుల వద్ద ఆధారాలు ఉంటే వారు వెళ్లి ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ తరఫున మరో సీనియర్ న్యాయవాది నిరంజన్రెడ్డి వాదనలు వినిపిస్తూ అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలని కోరగా జస్టిస్ బాగ్చి విభేదించారు. రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా స్పందిస్తూ ధర్మాసనం గత ఉత్తర్వుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అన్నిచోట్లా సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు చేసిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో తాము గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అన్ని ఎన్నికలకూ పర్తింపజేస్తామని, అలాగే వాటి రికార్డులను దాచిపెట్టాలని సీజేఐ సూచించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: చంద్రబాబుపై జగన్ ఫైర్

అమరావతి, :ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో రావణ కాసుర పాలన నడుస్తోందని ఆయన మండి పడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపిం చడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై తాము ఆధారాలు సేకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), గవర్నర్తో పాటు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు.తమ పిటిషన్పై స్పందించిన సుప్రీం కోర్టు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్ల దాఖలుకు స్వేచ్ఛ కల్పించాలని, అభ్యర్థులకు రక్షణ, సీసీటీవీ రికార్డింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని జగన్



గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీలలో తమ అభ్య ర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, కానీ ఎస్ఈసీ కేవలం పరిమిత సంఖ్యలో కొన్ని చోట్ల మాత్రమే రీ-నామినేషన్లకు అవకాశం ఇచ్చిందని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్ష విజయాల కోసం చంద్రబాబు నిబంధనలు మార్చుతున్నారని, ఇది మహాభారతంలోని మాయాజూదాన్ని తలపిస్తోందని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు, ఏకగ్రీవాలపై వైసీపీ నేతల ఫేక్ ప్రచారాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో హోరాహోరీగా నామినేషన్లు దాఖలవుతున్నాయని అసత్యపు ప్రచారాలకు ఫ్యాన్ పార్టీ కేడర్ దిగుతున్నారు. తెలుగుదేశం పార్టీ కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసినట్లు వైసీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. 28 జిల్లాల్లో 9829 ఎంపీటీసీలకు గానూ మొత్తం 32,095 నామినేషన్లు దాఖలైనట్లు వైసీపీ నేతలు ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. మొత్తం 15,017 నామినేషన్లను టీడీపీ అభ్యర్థులు దాఖలు వేశారు. ఇప్పటికీ 12,419 నామినేషన్లను వైసీపీ అభ్యర్థులు దాఖలు చేశారు. జనసేన పార్టీ తరపున 2073 మంది నామినేషన్లను దాఖలు చేశారు. బీజేపీ నుంచి 562 నామినేషన్లు దాఖలయ్యాయి. 28 జిల్లాల్లో 659 జెడ్పీటీసీ స్థానాలకు గానూ మొత్తం 2805 నామినేషన్లు దాఖలు అయ్యాయి.వైసీపీ నుంచి 1092 మంది నామినేషన్లు వేశారు. తెలుగుదేశం పార్టీ తరపున 1055 నామినేషన్లు దాఖలయ్యాయి. జనసేన పార్టీ నుంచి 178, బీజేపీ తరపున 111 నామినేషన్లు దాఖలయ్యాయి. 2020లో జరిగిన పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీగా ఏకగ్రీవలైన విషయం తెలిసిందే. నాడు జరిగిన పట్టణ స్థానిక సంస్థల్లో 20.72 శాతం ఏకగ్రీవాలను వైసీపీ చేసుకుంది. జగన్ మోహన్ రెడ్డి పాలనలో జరిగిన గ్రామీణ స్థానిక సంస్థల్లో 24 శాతం మేర ఎంపీటీసీ స్థానాలు, 19 శాతం మేర జెడ్పీటీసీ స్థానాలను ఏకగ్రీవంగా బలవంతంగా చేజిక్కించుకున్నారు. వైసీపీ నేతల విధ్వంసాలు, దాడులతో గొడవలను సృష్టించి ఏకగ్రీవం చేసుకుని విజయం సాధించామని నాడు జగన్ అండ్ కో ప్రకటించిన విషయం తెలిసిందే.

ఆర్నబ్ తుఫాన్.. మునిసిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశాలివే



అమరావతి, అక్టోబర్ 28:

ఆర్నబ్ తుఫాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల మునిసిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో పట్టణాల్లో జన జీవనానికి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లపై చెట్లు కూలిన చోట వెంటనే తొలగించేలా తగిన యంత్రాలతో సిబ్బంది అలెర్ట్గా ఉండాలన్నారు. ఈదురు గాలులతో ప్రమాదకర హోర్డింగ్ల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై, డ్రైయిన్లలో నీరు నిలువకుండా ఇంజినీరింగ్ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షం కారణంగా పారిశుద్ధ్య సమస్యలు, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు.ఆర్నబ్ తుఫాన్ బీభత్సంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు.

తుఫాన్పై వెనిగండ్ల రాము సమీక్ష.. స్వయంగా కారు నడుపుతూ గుడివాడలో పర్యటన



కృష్ణా జిల్లా, అక్టోబర్ 28: తుఫాన్ నేపథ్యంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అప్రమత్తమయ్యారు. తుఫాన్ పరిస్థితిపై కూటమి నాయకత్వంతో గ్రూప్ కాల్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనంతరం స్వయంగా కారు డ్రైవ్ చేసుకుం టూ పట్టణంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఏలూరు రోడ్, బస్టాండ్, మార్కెట్ సెంటర్, జైన్ స్ట్రీట్, ఆఫీస్ రోడ్, కొత్తపేటలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. రోడ్లపై కూలిన చెట్ల తొలగింపు పనులను పరిశీలించారు. పట్టణంలో 80 శాతం చెట్ల తొలగింపు పూర్తి అయ్యింది. దీంతో మున్సిపల్ యంత్రాంగం పనితీరును ఎమ్మెల్యే అభినందించారు.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. బైక్లపై తిరగవద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. సాయంత్రం వరకు ఇదే పరిస్థితి ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు.

తీరం దాటిన 'అర్నబ్' తుపాను - కొనసాగనున్న వర్షాలు

అమరావతి :అర్నబ్ తుపాను తీరం దాటింది. యానాంకు నైరుతి దిశలో నరసాపురానికి దగ్గరగా తీరం దాటినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ఇప్పుడు క్రమంగా బలహీనపడుతున్నట్లు అధికారులు తెలిపారు. తుపాను తీరం దాటిన క్రమంలో ఉభయ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మధ్యాహ్నం వరకు వర్షాలు కొనసాగనున్నాయని వాతావరణ అధికారులు తెలిపారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు, వర్షాలు కొనసాగుతున్నాయి. కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తీవ్ర తుపాను దృష్ట్యా ఇవాళ భారీ, అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇవాళ అల్లూరి, అనకాపల్లి, విశాఖ, శ్రీకాకుళం, కోనసీమ, కృష్ణా,



తూర్పుగోదావరి జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది.అర్నబ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం వర్షం దంచి కొట్టింది. గోదావరి జిల్లాలు భారీ వర్షాలకు చిగురుటాకులా వణికాయి. భారీ ఈదురుగాలుల ధాటికి పలు చోట్లు చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. ఇళ్లలోకి నీరు చేరి జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాకినాడలోని జగన్నాథపురం, గోలీలపేట, ఇందిరా నగర్, ముత్తా నగర్ ప్రాంతాలు నీట మునిగాయి. చాలా ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో స్థానికులు ఇళ్లకు తాళాలు వేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. జగన్నాథపురం రాజీవ్ గృహకల్ప ఆపార్ట్మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ నీట మునిగింది. దీంతో నివాసితులు రెండో అంతస్థులోకి వెళ్లారు. సముద్రం శాంతించాలని కోరుతూ స్థానికులు గ్రామ దేవత మహాలక్ష్మీ అమ్మవారికి పూజలు చేశారు. ఈదురుగాలుల ధాటికి కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో చింతనలంకలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలోని ధ్వజస్తంభం నేలకొరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, పాలకొల్లు, అచంట నియోజకవర్గాల్లో భారీ ఈదురుగాలులు వీస్తున్నాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా.. కొత్త తేదీలు ఇవే!

అమరావతి :ఆంధ్రప్రదేశ్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్ నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు ఆంధ్రప్రదేశ్లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు.



అదేవిధంగా, నవంబర్ 5న చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

ముగ్గురు ఐపీఎస్లను తొలగించండి.. రాష్ట్రపతికి వైసీపీ ఎంపీ గురుమూర్తి లేఖ

అమరావతి :



ఆంధ్రప్రదేశ్లో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని కోరుతూ వైసీపీ ఎంపీ గురుమూర్తి రాష్ట్రపతి, భారత ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి సహా పలువురు ఉన్నతాధికారులకు లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆయన తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు.డీఐజీ కోయ ప్రవీణ్, అన్నమయ్య ఎస్పీ ధీరజ్ కనుబిల్లి, కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల సమయంలోనూ డీఐజీ కోయ ప్రవీణ్పై పక్షపాత ఆరోపణలు రావడంతో ఎన్నికల సంఘం ఆయన్ను విధుల నుంచి తొలగించిందని, అలాంటి అధికారిని మళ్లీ నియమించడం నిబంధనలకు విరుద్ధమని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పుంగనూరు, పులివెందుల, కమలాపురం, బద్వేల్ వంటి ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థులపై దాడులు జరిగాయని, వారిని అడ్డుకున్నారని గురుమూర్తి ఆరోపించారు. ముఖ్యంగా పుంగనూరులో తమ పార్టీ ఒక్క నామినేషన్ కూడా దాఖలు చేయలేకపోయిందని పేర్కొన్నారు. పోలీసుల పక్షపాత వైఖరి, పర్యవేక్షణ లోపాలపై స్వతంత్ర విచారణ జరిపించాలని, అభ్యర్థులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ఆయన తన లేఖలో కోరారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం
గురువారం,
అక్టోబర్ 29 2026

మనిషివా.. రోబోవా.. అభిషేక్ క్యాచ్ కోసం గాల్లోకి అలా..



సులభంగా పూర్తి చేయాల్సిన క్యాచ్‌ను స్టైలిష్‌గా పట్టుకునే ప్రయత్నం చివరకు బౌండరీకి నాలుగు పరుగులు ఇచ్చేలా చేసింది.
సైమన్ డౌల్ ఆగ్రహం..ఫిలిప్స్ ప్రయత్నంపై న్యూజిలాండ్ కామెంటేటర్ సైమన్ డౌల్ (ూఅఎశీఅ ణశీబశ్రీశ్రీ) అసంతృప్తి వ్యక్తం

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ఫీల్డర్లలో గ్లెన్ ఫిలిప్స్ ఒకడు. అసాధ్యంగా కనిపించే క్యాచ్‌లను సైతం ఒడిసిపట్టడం అతడికి అలవాటు. అయితే భారత్‌తో జరిగిన మూడో టీ20లో మాత్రం అతడి ఫీల్డింగ్‌లో ఊహించని తప్పిదం చోటుచేసుకుంది. సులభంగా అందుకునే అవకాశం ఉన్న క్యాచ్‌ను అత్యుత్సాహంతో చేజార్చుకోవడంతో విమర్శలు ఎదుర్కొన్నాడు.అభిషేక్ క్యాచ్‌కు ప్రయత్నం. .భారత ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో కైల్ జేమీసన్ షార్ట్ ఆఫ్ లెంగ్త్ బంతిని సంధించాడు. అప్పటికే రికార్డు సెంచరీ సాధించిన అభిషేక్ శర్మ ఆ బంతిని డీప్ స్క్వేర్ లెగ్ వైపు బలంగా లాగాడు. అక్కడ డీప్ మిడ్ వికెట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్ బంతి వైపు వేగంగా పరిగెత్తాడు. బంతి దగ్గరకు అతడు సులభంగానే చేరుకున్నాడు. క్యాచ్ పట్టేందుకు తగినంత సమయం కూడా ఉంది. అయితే చివరి క్షణంలో రెండు చేతులతో బంతిని అందుకునే బదులు మరో విధంగా ప్రయత్నించాడు.గాల్లోకి ఎగిరి.. క్యాచ్ మిస్ బంతి తన చేతుల ఎత్తులోకి వస్తుండగా ఫిలిప్స్ ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి ఎడమ చేతిని చాచాడు. ఆ ప్రయత్నం విఫలమైంది. బంతి అతడి చేతిని దాటి బౌండరీ రేఖను తాకింది. చేశాడు. ప్రసారంలోనే అతడి నిర్ణయాన్ని తప్పుపట్టాడు. "అక్కడ గ్లెన్ ఫిలిప్స్ హీరో అవ్వాల్సిన అవసరం లేదు. రెండు చేతులతో పరుగెత్తుకుంటూ వెళ్లి క్యాచ్ పట్టొచ్చు. బంతి అతడి చేతుల ఎత్తులోనే వచ్చింది" అంటూ డౌల్ వ్యాఖ్యానించాడు.తర్వాతి బంతికే ట్విస్ట్.. అయితే ఈ ఘటనకు వెంటనే ఆసక్తికరమైన మలుపు వచ్చింది. క్యాచ్ మిస్ చేసిన తర్వాతి బంతికే ఫిలిప్స్ అభిషేక్ శర్మను క్యాచ్ పట్టాడు. భారత బ్యాటర్ బంతిని బౌండరీ దాటించేందుకు ప్రయత్నించినా సక్సెస్

కోహ్లీ, రోహిత్ రికార్డులు బద్దలు కొట్టిన కాటేరమ్మ కొడుకు..



టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ పేరు మార్మోగుతోంది. న్యూజిలాండ్‌తో మూడో టీ20లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టిన ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. భారత క్రికెట్‌లో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. పురుషుల టీ20 క్రికెట్‌లో భారత ఆటగాళ్లలో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు.న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 10 సిక్సర్లు ఉన్నాయి. దీంతో తన టీ20 కెరీర్‌లో సెంచరీల సంఖ్యను 11కు పెంచుకున్నాడు.
ఈ రికార్డుతో ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న విరాట్ కోహ్లీని అభిషేక్ వెనక్కి నెట్టాడు. విరాట్ కోహ్లీ ఖాతాలో 10 టీ20 సెంచరీలు ఉన్నాయి. ఇప్పుడు అభిషేక్ శర్మ 11 శతకాలతో భారత ఆటగాళ్ల జాబితాలో నంబర్ వన్‌గా నిలిచాడు.భారత ఆటగాళ్లలో అత్యధిక టీ20 సెంచరీలుఇక ఈ జాబితాలో అభిషేక్ శర్మ సాధించిన ఘనత ప్రత్యేకమైనది. కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజ బ్యాటర్లను అధిగమించి అత్యధిక టీ20 సెంచరీల రికార్డును తన పేరుతో నమోదు చేసుకోవడం అతడి దూకుడు బ్యాటింగ్‌కు నిదంగా న్యూజిలాండ్‌పై అతడి ఇన్నింగ్స్ మరో స్థాయిలో నిలిచింది. పవర్‌ప్లేలోనే భారీగా పరుగులు రాబట్టిన అభిషేక్.. ఆ తర్వాత కూడా అదే దూకుడును కొనసాగిస్తూ 35 బంతుల్లో శతకం సాధించాడు. దీంతో భారత టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ కొత్త రికార్డు బుక్‌ను రాస్తున్నాడు.

తొలి రౌండ్ వేలంలో ఐదుగురు.. నలుగురు మనోళ్లే..!




మహిళల ప్రీమియర్ లీగ్ 2027 మినీ-వేలం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. కేరళలోని కొచ్చిలో ఉన్న గ్రాండ్ హయత్ హోటల్‌లో రేపు (అక్టోబర్ 28) సాయంత్రం జరగనున్న ప్లేయర్స్ వేలంలో మొత్తం 146 మంది మహిళా క్రికెటర్ల పేర్లను ప్రకటించనున్నారు.ఈ 146 మంది ఆటగాళ్లలో, మొదటి సెట్‌లో 6 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారు. అంటే, మొదట ఈ ఆరుగురు ఆటగాళ్ల కోసం బిడ్డింగ్ జరుగుతుంది, ఆ తర్వాత ఆల్‌రౌండర్లు మరియు వికెట్ కీపర్ల కోసం వేలం ప్రక్రియ నిర్వహించబడుతుంది. దానికి అనుగుణంగా, మొదటి రౌండ్ బిడ్డింగ్‌లో కనిపించే 6 మంది ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది.సోఫియా డంక్లీ: ఇంగ్లండ్ విధ్వంసకర బ్యాట్స్‌మన్ సోఫియా డంక్లీ, 50 లక్షల రూపాయల కనీస ధర్వంసకర బ్యాట్స్‌మన్ సోఫియా డంక్లీ, 50 లతో వేలం జాబితాలో చేర్చబడింది. గతంలో గుజరాత్ జెయింట్స్ తరఫున ఆడిన డంక్లీ, వేలం తొలి జాబితాలో ఉంది.గుణాలన్ కమలినీ: భారతదేశపు ప్రతిభావంతురాలైన యువ క్రీడాకారిణి గుణాలన్ కమలినీ ఈసారి తన కనీస ధ్వంసకర బ్యాట్స్‌మన్ సోఫియా డంక్లీ, 50 లర రూ. 40 లక్షలుగా ప్రకటించింది. గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్న కమలినీ, ఈసారి కొత్త జట్టులో చేరే అవకాశం ఉంది.

డీమార్ట్‌లో తక్కువ ధరకే సరుకులు కొనాలంటే ఏం రోజు వెళ్తే మంచిది?



నెలవారీ నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాలంటే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చే పేరు డీమార్ట్. బియ్యం, పప్పులు, నూనె నుంచి సబ్బులు, డిటర్జెంట్లు, టూత్‌పేస్ట్‌ల వరకు ఎన్నో వస్తువులు ఒకే చోట లభించడంతో వినియోగదారులు ఈ స్టోర్లకు ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే డీమార్ట్‌కు ఏ రోజు వెళ్తే తక్కువ రద్దీ ఉంటుంది? ఏ సమయంలో షాపింగ్ చేస్తే సౌకర్యంగా ఉంటుంది? నిజంగా డబ్బు ఆదా చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇప్పుడు తెలుసుకుందాం.
డీమార్ట్‌లో ప్రశాంతంగా షాపింగ్ చేయాలనుకునే వారు సాధ్యమైనంతవరకు సోమవారం నుంచి గురువారం మధ్యలో వెళ్లడాన్ని పరిశీలించవచ్చు. ముఖ్యంగా ఉదయం స్టోర్ తెరిచిన తర్వాత లేదా రద్దీ తక్కువగా ఉండే సమయంలో వెళ్లడం వల్ల బిల్లింగ్ కౌంటర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం తగ్గవచ్చు. అయితే అన్ని స్టోర్లలోనూ ఇదే పరిస్థితి ఉంటుందని చెప్పలేం. ప్రాంతం, స్థానిక కొనుగోళ్ల తీరు, పండుగలు, సెలవులను బట్టి రద్దీ మారుతుంది. అందువల్ల మీకు దగ్గరలోని స్టోర్‌కు వెళ్లే సమయాన్ని వీలైతే ముందుగానే ప్లాన్ చేసుకోవడం మంచిది.నెల చివర్లో వెళ్తే ఎక్కువ డిస్కౌంట్లు వస్తాయా?డీమార్ట్‌లో నెల చివరి రోజుల్లోనే ఎక్కువ డిస్కౌంట్లు లభిస్తాయని చాలామంది భావిస్తుంటారు. అయితే ప్రతి నెల చివరి తేదీల్లోనే ప్రత్యేక ఆఫర్లు ఉంటాయని నిర్ధారించే అధికారిక సమాచారం ఏమి ఉండదు. కొన్ని ఉత్పత్తులపై ప్రత్యేక ధరలు, బహుళ ప్యాక్‌లపై తగ్గింపులు, అదనపు వస్తువులు ఉచితంగా ఇచ్చే ఆఫర్లు వివిధ సమయాల్లో కనిపించవచ్చు. అందుకే నెల చివరి వరకు వేచి ఉండటం కంటే, మీకు అవసరమైన వస్తువుల ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించడం ప్రయోజనకరం.వీకెండ్‌లో షాపింగ్ చేయడం మంచిదేనా?శనివారం, ఆదివారం రోజుల్లో ఉద్యోగాలు చేసే వారు, కుటుంబాలతో షాపింగ్‌కు వచ్చే వారు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల కొన్ని స్టోర్లలో రద్దీ పెరగవచ్చు. ముఖ్యంగా పండుగలకు ముందు, నెలవారీ సరుకులు కొనుగోలు చేసే సమయాల్లో ఈ పరిస్థితి కనిపించవచ్చు.వీకెండ్‌లోనే వెళ్లాల్సి వస్తే వీలైనంత త్వరగా వెళ్లడం, ముందుగానే షాపింగ్ జాబితా సిద్ధం చేసుకోవడం మంచిది. అయితే వీకెండ్‌లోనే మంచి ఆఫర్లు ఉంటాయని లేదా ఆ రోజుల్లో ధరలు ఉంటాయని నిర్ధారించలేం. ఆఫర్లు ఉత్పత్తిని బట్టి మారుతుంటాయి.

ఖాతాదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బ్యాంకులోని డబ్బు ఎవరికి దక్కుతుంది?



ఈ రోజుల్లో బ్యాంకు ఖాతా కేవలం డబ్బును దాచుకోవడానికి మాత్రమే ఉపయోగపడదు. దీనిని ప్రభుత్వ పథకాల చెల్లింపులు, జీతాలు, రుణ వాయిదాలు, ఆన్‌లైన్ లావాదేవీల కోసం కూడా ఉపయోగిస్తారు. బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు, మనం ఒక నామినీ పేరును ఇస్తాము. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకునే ప్రక్రియను సులభతరం చేయడమే నామినీని నియమించడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం.
నామినీ మరణించిన సందర్భంలో..
అయితే ఖాతాదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే ఏమి జరుగుతుంది? అటువంటి పరిస్థితిలో బ్యాంకులోని డబ్బు దానంతట అదే ప్రభుత్వానికి చెందదు. చట్టబద్ధమైన వారసులు సరైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి ఈ డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు. వారసుడు ఎవరనేది, అతనికి ఎంత అధికారం ఉందనేది ఆయా చట్టాలు, వీలునామా, కుటుంబ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.
బ్యాంకులో డబ్బు:బ్యాంకు నుండి డబ్బు పొందే ప్రక్రియను సులభతరం చేసే వ్యక్తిని నామినీ అంటారు. కానీ అతను నామినీ అయినంత మాత్రాన ఆ డబ్బుకు పూర్తి యజమాని అయిపోడు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) మార్గదర్శకాల ప్రకారం, ఒక బ్యాంకు నామినీకి డబ్బు చెల్లించినప్పుడు, చట్టబద్ధమైన వారసుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్నట్లు బ్యాంకు స్పష్టం చేయాలి.వారసత్వ హక్కులు:బ్యాంకు నుండి డబ్బును క్లెయిమ్ చేయడానికి ఏ పత్రాలు అవసరం? సాధారణంగా మరణించిన ఖాతాదారుని మరణ ధృవీకరణ పత్రం, క్లెయిమ్ చేసేవారి గుర్తింపు, చిరునామా రుజువు, బ్యాంకు క్లెయిమ్ ఫారం, చట్టబద్ధమైన వారసుని రుజువు అవసరం. అవసరాన్ని బట్టి, బ్యాంకు వారసత్వ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల గురించిన సమాచారం, మరణ ధృవీకరణ పత్రం లేదా నష్టపరిహార పత్రం అడగవచ్చు. అయితే, ఈ పత్రాలన్నీ ప్రతి సందర్భంలోనూ తప్పనిసరి కాదు.మరణ ధృవీకరణ పత్రంఖాతాలోని మొత్తం బ్యాంకు విధానాలు, వారసుల మధ్య వివాదాలు మరియు వీలునామాలను బట్టి అవసరమైన పత్రాలు మారవచ్చు. నామినేట్ చేయని ఖాతాల క్లెయిమ్‌ల విషయంలో వారసులను అనవసరంగా వేధించవద్దని, సరైన విధానం ప్రకారం చెల్లింపులు చేయాలని రిజర్వ్ బ్యాంక్, బ్యాంకులను ఆదేశించింది. అందువల్ల, ముందుగా సంబంధిత బ్యాంకు శాఖను సందర్శించి, అవసరమైన పత్రాల ఖచ్చితమైన జాబితాను పొందడం ఎల్లప్పుడూ మంచిది.

రూ.2 లక్షల మార్కు దిగువకు వెండి ధర..



వెండి కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ఇది నిజంగా గుడ్‌న్యూస్. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధరలు భారీగా తగ్గాయి. పది నెలలకు పైగా కాలంలో తొలిసారిగా కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కు దిగువకు చేరింది. బంగారం ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో విలువైన లోహాలపై ఒత్తిడి, అమెరికా డాలర్ బలపడటం ధరల పతనానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో బంగారం, వెండి ధరలు ఎలా కదులుతాయన్న దానిపై పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.భారీగా తగ్గిన వెండి ధరఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వివరాల ప్రకారం.. ఢిల్లీలో మంగళవారం (అక్టోబర్ 27) వెండి ధర కిలోకు రూ.4,000 తగ్గి రూ.1,98,000కు చేరింది. అంతకుముందు ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.2,02,000 వద్ద ముగిసింది. తాజా తగ్గుదలతో వెండి ధర పది నెలలకు పైగా కాలంలో కనిష్ట స్థాయికి చేరినట్లు నివేదిక పేర్కొంది. గతంలో డిసెంబర్ 16న కిలో వెండి ధర రూ.1,98,500గా నమోదైంది. బంగారం ధరలూ తగ్గుముఖంవెండితో పాటు బంగారం ధర కూడా దిగివచ్చింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 10 గ్రాములకు రూ.500 తగ్గి రూ.1,45,800కు చేరింది. అంతకుముందు సెషన్‌లో ఈ ధర రూ.1,46,300గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీనమైన ధోరణి, డాలర్ బలపడటం దేశీయ బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది తెలిపారు. సమీప భవిష్యత్తులో బంగారం ధరలు 10 గ్రాములకు రూ.1.40 లక్షల నుంచి రూ.1.44 లక్షల మధ్య కదలవచ్చని ఆయన అరనా వేశారు.అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఒత్తిడిఅంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ బంగారం ఔన్సుకు 4,011.44 డాలర్లకు తగ్గగా, వెండి ధర ఒక శాతానికి పైగా పడిపోయి ఔన్సుకు 53.41 డాలర్లకు చేరింది. డాలర్ బలపడటం, పెట్టుబడిదారుల అప్రమత్తత విలువైన లోహాలపై ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు, వెండికి సంబంధించిన పారిశ్రామిక డిమాండ్‌పై ఆందోళనలు కూడా ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇంకా తగ్గుతాయా బంగారం, వెండి ధరలు?అమెరికా ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధాన నిర్ణయాలపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం, ఫెడ్ నుంచి వెలువడే సంకేతాలు, డాలర్ కదలికలు బంగారం, వెండి ధరల తదుపరి దిశను ప్రభావితం చేయవచ్చు. అయితే వడ్డీ రేట్ల తగ్గింపు ప్రభావం మార్కెట్ అంచనాలు, డాలర్ బలం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ధరలు మరింత తగ్గుతాయని ఇప్పుడే ఖచ్చితంగా చెప్పలేం.గమనిక: ఇవి ఢిల్లీ మార్కెట్ ధరలు. మీ నగరం, స్వచ్ఛత, పన్నులు, ఆభరణాల తయారీ ఛార్జీల ఆధారంగా వినియోగదారులు చెల్లించే ధరలు మారవచ్చు. కొనుగోలు చేసే ముందు తాజా స్థానిక ధరలను పరిశీలించడం మంచిది.

ఆ టాలీవుడ్ హీరో అంటే చాలా ఇష్టం..



తెలుగు సినిమా పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది యంగ్ హీరోయిన్ రితికా నాయక్. విశ్వక్ సేన్ 'ఆశోకవనంలో అర్జున కల్యాణం'తో తెలుగు ఆడియెన్స్ ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత నానితో కలిసి హాయ్ నాన్న అనే సినిమాలో యాక్ట్ చేసింది. ఇక తేజ సజ్జా తో కలిసి రితికా నటించిన మిరాయ్ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఏకంగా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో ఫేమస్ అయిపోయింది రితిక. ఇక ఆ మధ్యన వరుణ్ తేజ్ తో కలిసి ఆమె నటించిన కొరియన్ కనకరాజు కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో సందీప్ కిషన్ పవర్ పేట ఒకటి కాగా, డ్యూయెట్ అనే ఓ తమిళ బైలింగువల్ సినిమా కూడా ఉంది. ప్రస్తుతం ఈ సినిమాల షూటింగుల్లో బిజీగా ఉంటోంది రితికా నాకక్. ఇదిలా ఉంటే మంగళవారం (అక్టోబర్ 27) రితికా నాయక్ పుట్టిన రోజు. ఈ నేపథ్యంలో పలువురు సినీ ప్రముఖులు, సినీ అభిమానులు, నెటిజన్లు ఈముద్దుగుమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే క్రమంలో రితికాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు మరోసారి నెట్టింట వైరలవుతున్నాయి. అలాగే గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో ఆమె చెప్పిన మాటలు కూడా మరోసారి తెర మీదకు వస్తున్నాయి'నాకు అందమైన రూపం ఉందని మాత్రమే కాకుండా.. 'బాగా నటిస్తుంది' అని ప్రేక్షకులు అనుకోవాలన్నదే నా లక్ష్యం. అన్ని రకాల పాత్రల్లోనూ నటించాలని ఉంది. ఒక్క తరహా పాత్రలకే పరిమితం కావడం నాకు ఇష్టం లేదు' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది రితిక. మీ క్రష్ ఎవరని రితికాను ఓ సందర్భంలో అడగ్గా.. తనకు అల్లు

వరుసగా ఆరు ఫ్లాపులు.. అయినా చేతిలో ఏకంగా అరడజను సినిమాలు..



హీరోలతో పోల్చితే సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ చాలా తక్కువగా ఉంటుంది. వరుసగా రెండు, మూడు ఫ్లాపులు పడితే చాలు హీరోయిన్లకు అవకాశాలు కరవవుతాయి. ఫలితంగా సినిమా ఇండస్ట్రీ నుంచి ఫేడవుట్ అయిపోతారు. అయితే టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ఇందుకు

హైదారాబాద్ లో పుట్టి బెంగళూరులో పెరిగింది నిధి అగర్వాల్. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ 2017లో మున్నా మైఖెల్ అనే హిందీ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.హైదారాబాద్ లో పుట్టి బెంగళూరులో పెరిగింది నిధి అగర్వాల్. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ 2017లో మున్నా మైఖెల్ అనే హిందీ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 2018లో అక్కినేని నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది నిధి. ఈ సినిమా బాగా ఆడడంతో ఈ ముద్దుగుమ్మకు వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. అక్కినేని అఖిల్ తో నటించిన మిస్టర్ మజ్ను నిరాశపరిచినా ఇస్మార్ట్ శంకర్ ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తీసుకొచ్చింది.2018లో అక్కినేని నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది నిధి. ఈ సినిమా బాగా ఆడడంతో ఈ ముద్దుగుమ్మకు వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. అక్కినేని అఖిల్ తో నటించిన మిస్టర్ మజ్ను నిరాశపరిచినా ఇస్మార్ట్ శంకర్ ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తీసుకొచ్చింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అందం, అభినయానికి అందరూ ఫిదా అయిపోయారు. సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వచ్చాయి.ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అందం, అభినయానికి అందరూ ఫిదా అయిపోయారు. సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత సుమారు 6 సినిమాల్లో నటించింది నిధి. అందులో పవన్, ప్రభాస్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఈ సినిమాలేవీ పెద్దగా ఆడలేదు. అయితే ఇప్పటికీ ఈ బ్యూటీ చేతిలో సుమారు అరడజను సినిమాలు ఉన్నాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత

నా వైఫ్ మిస్సింగ్ సినిమా రివ్యూ



కథ:బాల సుబ్రమణ్యం (వరుణ్ సందేశ్) వృత్తిరీత్యా ఓ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తుంటాడు. పెద్దలు కుదిర్చిన పెళ్లిలో స్వప్న (శ్వేతా బసు ప్రసాద్)తో అతని వివాహం జరుగుతుంది. అయితే పెళ్లైన కొత్త నుంచే ఆ భార్యాభర్తల మధ్య సఖ్యత లోపిస్తుంది, తరచుగా మనస్పర్థలతో గొడవలు పడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇద్దరూ కలిసి గుడికి వెళ్లిన సమయంలో స్వప్న సడెన్‌గా మాయమవుతుంది. తన భార్య కనిపించడం లేదంటూ బాల సుబ్రమణ్యం పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇస్తాడు. అసలు గుడిలో ఉన్న స్వప్న ఏమైంది? ఆమె ఎటో వెళ్లిపోయిందా లేక ఎవరైనా కిడ్నాప్ చేశారా? భార్యను వెతికే క్రమంలో ఈ భర్తకు ఎదురైన సవాళ్లు ఏంటి? వాళ్లిద్దరి మధ్య దూరం పెరగడానికి అసలు రీజన్ ఏంటి? అన్నదే ఈ సినిమా మెయిన్ ప్లాట్.

కథనం:థ్రిల్లర్ సినిమాలకు స్క్రీన్ ప్లే చాలా కీలకం. ఈ విషయంలో డైరెక్టర్ నాన్-లీనియర్ పద్ధతిని (ముందుకూ వెనకకూ వెళ్లే విధానం) ఫాలో అవుతూ కథను ముందుకు తీసుకెళ్లిన తీరు బాగా వర్కవుట్ అయింది. సినిమా మొదలైనప్పటి నుంచి భార్యాభర్తలు ఇద్దరి మీదా ప్రేక్షకుడికి ఒక రకమైన అనుమానం కలిగేలా సీన్స్ రాసుకోవడం సినిమాకు ప్లస్ అయ్యింది. ముఖ్యంగా కథలో వచ్చే రెండు మెయిన్ ట్విస్టులు ఆడియన్స్‌ను ఆకట్టుకుంటాయి. అయితే ఆ ట్విస్టులు ఇంకాస్త బలంగా పండాలంటే క్యారెక్టర్స్ మధ్య స్ట్రాంగ్ ఎమోషనల్ కనెక్షన్ ఉండాలి, కచ్చితంగా ఆ విషయంలో ఈ మూవీ అక్కడక్కడా స్లో అయినట్లు అనిపించినా కూడా ఆడియన్స్ పక్కకు వెళ్లకుండా ఆపగలిగే స్క్రీన్ ప్లేతోనే వచ్చింది. ఒక కీలకమైన క్యారెక్టర్ నిజాలు తెలుసుకుని సడెన్‌గా తన మనసు మార్చుకునే సీన్ చూస్తే ఆడియన్స్‌కు మోస్తరుగా కనెక్ట్ అవుతుంది. అలాగే సినిమా నిడివిని వీలైనంత తక్కువగా ఉంచాలనే తొందరలో దర్శకురాలు చాలా సీన్స్‌ను డీటెయిల్డ్‌గా చూపించకుండా పైపైన టచ్ చేస్తూ వెళ్లిపోయారు. సస్పెన్స్ రివీల్ చేసే విధానం ఇంకాస్త ఉత్కంఠభరితంగా ప్లాన్ చేసుకుని ఉంటే ఇంకాస్త బాగుండేది. ఇక క్లైమాక్స్ కూడా బాగానే డీల్ చేసారు. కోర్టు రూమ్ డ్రామాలను ఇష్టపడే ప్రేక్షకులకు మాత్రమే ఈ స్క్రీన్ ప్లే రుచిస్తుంది.

సిక్వర్ కొట్టబోతున్నాం.. 'ఆదర్శ కుటుంబం



20 ఏళ్ల తర్వాత వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'ఆదర్శ కుటుంబం'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దీపావళి వెలుగులను కాస్త ముందుగానే తీసుకొస్తూ అక్టోబర్ 30న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. "20 ఏళ్ల తర్వాత నాది, త్రివిక్రమ్ కలయికలో సినిమా వస్తుంది. ఎలాంటి సినిమా చేయాలనే ఒత్తిడి ఉండటం సహజం. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి సినిమాలు చేసిన తరువాత కథ ఎంచుకోవడం అనేది చాలా కష్టంగా ఉంటుంది. కానీ, త్రివిక్రమ్ ఇలాంటి అద్భుతమైన స్క్రిప్ట్ తో వచ్చారు. అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. కామెడీ మాత్రమే కాకుండా థ్రిల్, సస్పెన్స్ ఇలా అన్ని ఎమోషన్స్ తో ఇలాంటి అద్భుతమైన కథ చెప్పినప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. అక్టోబర్ 30న ఆదర్శ కుటుంబం విడుదల కాబోతుంది. మీకు తప్పకుండా నచ్చుతుంది. నేను ఫ్యామిలీ సినిమాలు చాలా చేశాను. కానీ, ఈ సినిమా చాలా ప్రత్యేకమైనది. ఏం జరిగినా నేను నా ఫ్యామిలీని కాపాడుకోవాలి. ఈ ఫ్యామిలీని నేను కాపాడుకుంటాను, వాళ్ళతోనే ఉంటాను.. అదే ఆదర్శ కుటుంబం. అభిమానుల ప్రేమ ఉంటే చాలు నాకు. మొదటి నుంచి నాకు ఆ ప్రేమను ఇస్తూనే ఉన్నారు. మన ఇండియన్ క్రికెటర్లు ఎలా సిక్సర్లు కొడుతున్నారో.. ఈ సినిమాతో స్టేడియం బయట మేము అలా సిక్సర్లు కొడతాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ థాంక్స్. ఇంత మంచి సినిమాని ఇచ్చిన దర్శకుడు త్రివిక్రమ్ కి, నిర్మాతలు చినబాబు గారికి, నాగవంశీకి ప్రత్యేక కృతజ్ఞతలు." అన్నారు.

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఎంత గొప్ప ఫోటో అయినా లేదా పెయింటింగ్ అయినా అది తగిలించడానికి ఒక గోడ కావాలి. ఈ సినిమా ఇంత గొప్పగా తీర్చిదిద్దబడటానికి తమన్ తన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో ఒక గోడలాగా నిలబడ్డాడు. ఇవాళ పొద్దున్నే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కంప్లీట్ చేశాం. నా గ్రాటిట్యూడ్ ని ఎలా ఎక్స్‌ప్రెస్ చేయాలో తెలియక.. తమన్ మాట్లాడున్న సమయంలో

హుషారు 2' టీజర్ అద్దిరిపోయింది? ఆర్. నారాయణమూర్తి



హెచ్‌కే ఫిల్మ్స్, కలియుగ వారధ క్రియేషన్స్ బ్యానర్ల మీద రాహుల్ వర్మ, కె. వీణా రాణి, కె. హనుమంత్ రాజు సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'హుషారు 2'. ఈ మూవీకి శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంటోనీ, దినేష్ తేజ్, శశిధర్, రాజై రోవన్, అభిజ్ఞ, శ్రీకాంత్ కన్ని, బాబీ రాచకొండ ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ టీజర్‌ని మంగళవారం నాడు రిలీజ్ చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌కి పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ .. 'హర్ష గారు 'హుషారు 2'లో నాకు గొప్ప పాత్రను ఇచ్చారు. చాలా ఏళ్ల తర్వాత మంచి పాత్రను పోషించాను. 'హుషారు'లో ఎంత నవ్వించారో.. అంతకు మించి నవ్విస్తూనే, ఆలోచించేలా చేస్తారు. నిరుద్యోగ సమస్యను ఎంతో గొప్పగా చూపించారు. పని హక్కుని కోల్పోతోన్నాం. శ్రమకు తగ్గ ప్రతిఫలం అనేది లేదు. నలిగిపోతోన్న యువతకి స్వతంత్రంగా, స్వేచ్ఛగా, ఆత్మాభిమానంతో బతకాలనే గొప్ప సందేశాన్ని ఇచ్చారు. ఇలాంటి గొప్ప చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. 'హుషారు 2' సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. దర్శకుడు హర్ష ఎక్కడా కూడా రాజీ పడడు. రవిరాజా పినిశెట్టి తర్వాత నాకు హర్షలో ఆ క్వాలిటీ కనిపించింది. కెమెరామెన్ ఎంతో ఓర్పుగా ఉన్నాడు. సినిమా నచ్చితే ప్రజలు ఎవరినైనా సరే స్టార్‌లను చేస్తారు. అలా ఈ మూవీని జనాలకు నచ్చేలా హర్ష తీశారు. 'హుషారు 2' మూవీని జనాల వద్దకు తీసుకు వెళ్లాలని మీడియాకి విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు.దర్శకుడు శ్రీ హర్ష కొనుగంటి మాట్లాడుతూ .. "హుషారు' నా జీవితంలో బెస్ట్ మెమోరీ. రెండో పార్ట్‌ని ఏదో తీయాలని తీయలేదు. నా జీవితంలో నా స్నేహితులతో కలిసి చేసిన సంఘటనల ఆధారంగానే 'హుషారు 2' తీశాను. నా చిన్ననాటి ఫ్రెండ్ రాహుల్ వర్మ ఈ సినిమాతో నిర్మాణంలోకి వచ్చాడు. నాకు రాహుల్ మంచి స్నేహితుడు. ఈ చిత్రంలో రాహుల్ పాత్ర అద్భుతంగా ఉంటుంది. సినిమాని చూస్తే అశోక్ గల్లా, శశి, దినేష్, రవి ఆంటోనీ రియల్ లైఫ్‌లో కూడా ఫ్రెండ్స్‌లా కనిపిస్తారు. మూర్తి గారితో వర్క్ చేయడం ప్రైస్ లెస్ మూమెంట్స్. ఆయనతో ఉండే సీన్స్ థియేటర్లో బ్లాస్ట్ అవుతాయి. సినిమా చాలా బాగా వచ్చింది. ముమ్ముందు ఈవెంట్లలో మరిన్ని మాట్లాడతాను' అని అన్నారు.కాగా హుషారు 2 సినిమా యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ అయినప్పటికీ ఇందులో నక్సలిజం బ్యాక్ డ్రాప్ కూడా ఉందట. అందులోనూ ఆర్ నారాయణమూర్తి పాత్రకు

సూపర్‌స్టార్‌కి ఉండాల్సిన అన్ని క్వాలిటీస్ ఆ హీరోకు ఉన్నాయి..



దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నటి త్రిష కృష్ణన్, ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన సహ నటులైన పవన్ కళ్యాణ్, మహేష్ బాబులతో పాటు ఇతర అంశాలపై ఆమె వ్యక్తం చేసిన అభిప్రాయాలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. టాలీవుడ్ హీరోలతో పాటు కోలీవుడ్ హీరోల గురించి కూడా త్రిష కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశారు. అలాగే సూపర్ స్టార్ అనే ట్యాగ్ గురించి కూడా ఆమె మాట్లాడారు.నటుడు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ, త్రిష ఆయనను అత్యంత నిజాయితీపరుడైన వ్యక్తిగా పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ "ఎవరి షరతులకు లోబడి ఉండకుండా తనదైన రీతిలో జీవితాన్ని జీవిస్తారు" అని, ఆయన ప్రజల గురించి పట్టించుకోలేదని కాదు కానీ, తాను కలిసిన వారిలో ఆయన అత్యంత నిజాయితీపరుడని త్రిష అన్నారు. ఈ వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్ అభిమానులను ఆకట్టుకున్నాయి.నటుడు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ, త్రిష ఆయనను అత్యంత నిజాయితీపరుడైన వ్యక్తిగా పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ "ఎవరి షరతులకు లోబడి ఉండకుండా తనదైన రీతిలో జీవితాన్ని జీవిస్తారు" అని, ఆయన ప్రజల గురించి పట్టించుకోలేదని కాదు కానీ, తాను కలిసిన వారిలో ఆయన అత్యంత నిజాయితీపరుడని త్రిష అన్నారు. ఈ వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్ అభిమానులను ఆకట్టుకున్నాయి.సూపర్‌స్టార్ మహేష్ బాబు గురించి త్రిష మాట్లాడుతూ, మహేష్ బాబుకు "సూపర్‌స్టార్‌కి ఉండాల్సిన ప్రతి లక్షణం ఉంది" అని ప్రశంసించారు. ఆయన చాలా కష్టపడే వ్యక్తి అని, తనకు సరైన షాట్ వచ్చే వరకు వర్షంలో కూడా కూర్చుని పనిచేయడానికి సిద్ధంగా ఉంటారని త్రిష వెల్లడించారు. ఇది మహేష్ బాబు పని పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్పష్టం చేస్తుంది. నటుడు వెంకటేష్ దగ్గర తాను సమయపాలన నేర్చుకోవాలనుకుంటున్నట్లు కూడా త్రిష పేర్కొన్నారు.సూపర్‌స్టార్

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224